# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow


పేజీలు 10

గురువారం, 12 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## 70 ఏళ్లు పైబడిన అందరికీ ఉచిత ఆరోగ్య బీమా

**ఢిల్లీ:** పేద, ధనిక తారతమ్యం లేకుండా దేశవ్యాప్తంగా 70 ఏళ్లు పైబడిన వారందరికీ రూ.5 లక్షల ఉచిత వార్షిక ఆరోగ్య బీమా లభించనుంది. దీంతో సహా రూ. 1,02,358 కోట్ల విలువైన ఆరు కీలక పథకాలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. రూ. 70,000 కోట్లతో పీఎంజీఎస్‌వై-4 కింద గ్రామాల్లో 62,500 కిలోమీటర్ల రహదారులు నిర్మించాలని క్యాబినెట్ తీర్మానించింది. 25 మెగావాట్ల సామర్థ్యం మించి నిర్మించే జల విద్యుత్తు ప్రాజెక్టులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించింది. పీఎం-ఈ డ్రైవ్ పథకం కింద విద్యుత్తు వాహనాలు, ఛార్జింగ్ స్టేషన్లకు, పీఎం ఈ-బస్ కింద నగరాల్లో తిరిగే విద్యుత్తు బస్సులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలని తీర్మానించింది.



# రాష్ట్రమంత్రివర్గ కూర్పుల్లో బీసీలకిచ్చిన చోటేది?

**ఎం.పి.వద్దిరాజు రవిచంద్ర**



ఇంట్లోని బిడ్డలకు ఎంత ఆహారం అవసరమో లెక్కకట్టి తల్లి వంట చేస్తుంది. కుటుంబ నిర్వహణకు ఖర్చుల లెక్కలు తల్లిదండ్రులిద్దరు చూస్తారని, అదేవిధంగా ప్రజలందరి సంక్షేమం చూసే ప్రభుత్వం తల్లిదండ్రుల లెక్కన సమాజంలో సగభాగమైన బీసీల లెక్కలెందుకు చూడరని రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రశ్నించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ జి.లక్ష్మణ్ రాసిన "కులగణన, రిజర్వేషన్లు - శాస్త్రీయ అవగాహన" అన్న పుస్తకాన్ని బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో జస్టిస్ ఈశ్వరయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బీసీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అనుభవిస్తున్న బాధలు, నైరాశ్యం, కష్టాలను ప్రొఫెసర్ లక్ష్మణ్ తన పుస్తకంలో చక్కగా విశ్లేషించారన్నారు. పద్మవ్యూహంలో చిక్కుకున్న బీసీలు అందులోంచి బయటపడేందుకు మార్గాలు అన్వేషించుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ పుస్తకాన్ని బీసీల రాజ్యాంగంగా భావించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాల్సిన అవసరముందన్నారు. బీసీలకు దక్కాల్సిన న్యాయమైన హక్కులు, వాటాలపై అవగాహన కల్పిస్తూ సభలు, సమావేశాలు విస్తృతంగా జరుపుకోవాలని సూచించారు. బీసీల సమస్యల సాధనకు బీసీ బిడ్డగా పార్లమెంటులో కొట్లాడుతానని చెప్పారు. మహిళాబిల్లు ఆమోదంలో బీఆర్ఎస్ కీలకభూమిక పోషించిందన్నారు.

*తెలంగాణ ప్రభుత్వ మంత్రివర్గ కూర్పులో ఇద్దరే బీసీ మంత్రులున్నారని, మున్నూరు కాపు, ముదిరాజ్, యాదవ, మైనార్టీలు తదితర బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం ఎందుకు లేదని వద్దిరాజు రవిచంద్ర ప్రశ్నించారు. మేమెంతో మాకంత అన్న మార్గంలో బీసీ జనాభాకనుగుణంగా మంత్రివర్గ కూర్పులో స్థానాలుండా లన్నారు. బీసీలు 60 శాతం దాకా ఉంటే 42 శాతం ఎట్లా ఇస్తారని మా వాటా మాకే ఇవ్వాలని వద్దిరాజు డిమాండ్ చేశారు.*

### బీసీలు ప్రశ్నించనంతకాలం ఇంతే: కే.కేశవరావు

తమ వాటా తమకివ్వాలని ఎంతకాలమైతే బీసీలు అడగరో అప్పటి వరకు బీసీలు ఇదే స్థితిలో కొనసాగుతారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు అన్నారు. బీసీలది కులఉద్యమం కాదని, ఇది ప్రజాస్వామ్య ఉద్యమమని పుస్తకం రచయిత లక్ష్మణ్ రాశారని చెప్పారు. కులవృత్తుల ఉత్పత్తి శక్తులను కూలీలుగా మార్చారని అందుకే సమాజంలో అంతరాలు వచ్చాయన్నారు. 130 బీసీ కులాల వారున్నప్పుడు అందులో అన్ని బీసీ కులాలకెలా మంత్రిపదవులు పంపిణీ చేస్తారని విశ్లేషించారు. బీసీల రాజ్యం వచ్చేవరకు అధికారపంపిణీ వీళ్ళ చేతుల్లో ఉండదన్నారు. మంత్రివర్గంలో ఇద్దరు బీసీలకే మంత్రిపదవులిచ్చారని వద్దిరాజు అడుగుతున్నారని ఇదే ఆవేదన ప్రతి బీసీ ఎదలో ఉందన్నారు. పిసిసి జనరల్ సెక్రటరీగా వున్నప్పుడు మావాటా మాకు 50 శాతం కావాలని అడిగినట్లు గుర్తు చేశారు. ఆగ్రహించి రాజీనామా చేసి బైటకు వచ్చానన్నారు. తన అరవై ఏళ్ళ రాజకీయ పార్టీ అనుభవంలో తిరగబడితే పని జరిగింది కానీ కోరుకుంటూ పోతే పని జరుగలేదన్నారు. ప్రభుత్వం కులగణన చేస్తే ఆ తర్వాత మా వాటా మేం తీసుకుంటామని ప్రతి బీసీ మదిలో ఉందని కేశవరావు అభిప్రాయపడ్డారు.

### బీసీ సమస్యల జెండానెత్తితే బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం: జస్టిస్ ఈశ్వరయ్య

కులగణన ఉద్యమాన్ని బీఆర్ఎస్ తన భుజస్కంధాలపై వేసుకుంటే బీఆర్ఎస్ కు తిరిగి పూర్వవైభవం వస్తుందని రిటైర్డ్ జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావాలంటే బీసీల సమస్యల జెండా ఎత్తాలని తెలిపారు. అంతకు ముందు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, తెలంగాణ రాష్ట్ర సలహాదారుడు కే.కేశవరావు మాట్లాడిన దానికి ఆయన సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. బీసీలకు అన్ని రంగాల్లో సమ భాగస్వామ్యం ఉండాలన్నారు. బీసీలకు రిజర్వేషన్లు అన్నది ఎవరో ఇచ్చే భిక్ష కాదని, అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు కులగణన జరగాలని తెలిపారు. తెలంగాణలోని ఆనాటి 14 సంస్థానాల్లో ఆధిపత్యం ఆధిపత్య కులాలదేనని బ్రిటిష్ కాలం నుంచి నేటి పాలకుల వరకు పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా అగ్రకులాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయని వివరించారు. దేశంలో పెద్ద పెట్టుబడి దారుడైన ముఖేష్ అంబానీకి ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో పేదవానికి కూడా అదే స్థాయిలో సమాన గౌరవం లభించాలని భారత రాజ్యాంగం చెబుతుందని తెలిపారు. బీసీలు చైతన్యంతో హక్కులను సాధించుకుంటే అగ్రకులాల వాళ్ళు రిజర్వేషన్లు అడిగేదశకు వస్తారని ఆ దిశగా బీసీ ఉద్యమాలు పదునెక్కాలని చెప్పారు. 130 బీసీ కులాలకు వర్గీకరణ జరిపి ప్రతి చిన్న కులానికి కూడా న్యాయం జరిగేలా చేయాలని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న బీసీ కులాలు ఎంబీసీలు, కింది కులాలను అక్కున చేర్చుకోవాలన్నారు. బీహారులో మాదిరిగా తెలంగాణలో కూడా 60 శాతం బీసీ కులాలకు సంబంధించిన సమగ్ర కుటుంబసర్వేలు జరపాలని ప్రభుత్వానికి తెలిపారు. బీసీ కులాలు, ఇతర కులాలందరికీ సంబంధించిన జీవన విధానం తెలుసుకునేందుకు 100 అంశాలు పెట్టుకుని బీసీ కులగణన సర్వే చేయాలని సూచించారు. అన్ని రంగాల్లో మాదిరిగానే న్యాయస్థానాలలో కూడా బీసీలకు న్యాయం జరగటం లేదన్నారు. బీహార్ లో 40 శాతం నుంచి 65 శాతానికి రిజర్వేషన్లు పెంచితే పాట్నా హైకోర్టు కొట్టివేసిందని, దీనిపై తాను సుప్రీంకోర్టుకు అప్పీలుకు పోయానని జస్టిస్ ఈశ్వరయ్య తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ బీసీ ఉద్యమానికి బీసీ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, విద్యావంతులు పాలు పంచుకుని కులగణన ఉద్యమానికి మార్గదర్శకులు కావాలని కోరారు. పుస్తకరచయిత జి.లక్ష్మణ్ మాట్లాడుతూ పుస్తకంలోని అంశాలను విశ్లేషించి చెప్పారు. ఈ కార్యక్రమానికి సామాజిక ఉద్యమకారుడు రౌతు కనకయ్య అధ్యక్షత వహించగా విద్యుత్ బీసీ ఉద్యమ సంఘం నేత దేవుళ్ళ సమ్మయ్య, ఆకుల రజిత్, సీనియర్ జర్నలిస్టు దుర్గం రవీందర్, వనమాల చంద్రశేఖర్, ఉస్మానియా అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డి. మనోహర్ లు మాట్లాడారు,మున్నూరుకాపు సంఘం ప్రముఖులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు,ఆవుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను చెరబడితే జైలుకే..

### ఎంతటి మహామహులైనా ఆక్రమిత భూముల్ని అప్పగించాల్సిందే

### పోలీసుల పిల్లల కోసం హైదరాబాద్, వరంగల్‌లలో రెసిడెన్షియల్ స్కూళ్లు

### రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాటెత్తాలంటే వణుకు పుట్టాలి

### ఎస్సై, ఏఎస్సైల పాసింగ్ ఔట్ పరేడ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** చెరువుల్ని ఆక్రమించిన వారిని అవసరమైతే చెరసాలకు పంపాలనేదే ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'ఆక్రమణదారుల్లో ఎంతటి మహామహులున్నా చెరువులను వదిలి.. నీటిపారుదల శాఖకు అప్పగించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని తెలంగాణ పోలీసు అకాడమీలో ఎస్సై, ఏఎస్సై శిక్షణ పూర్తి చేసుకున్న 547 మంది పాసింగ్ ఔట్ పరేడ్‌కు సీఎం హాజరై.. వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పరేడ్ కమాండర్ పల్లి భాగ్యశ్రీ, జి.సౌమ్య, జైపాల్ రివాల్వర్లు, హోం మినిస్టర్స్ బ్యాటన్‌లు అందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రం పచ్చగా ఉండాలన్నా.. పంటలు పండాలన్నా ప్రాజెక్టులతోపాటు చెరువులు, కుంటలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. 'ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో, నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం. తాత్కాలికంగా కోర్టు ఆదేశాలు తెచ్చుకున్నా న్యాయస్థానాల్లో కొట్లాడి స్టేలను రద్దు చేయించి ఆక్రమణలను తొలగిస్తాం' అని సీఎం స్పష్టం చేశారు.

**..అలా అయితే సీఎంగా వైఫల్యం చెందినట్టే**

'గతంలో హైదరాబాద్‌కు జంట జలాశయాల నుంచి తాగునీరు సరఫరా అయ్యేది. వాటి చుట్టూ బాగా సంపాదించినవాళ్లు, ఆగర్భ శ్రీమంతులు ఫాంహౌస్‌లు నిర్మించుకున్నారు. వాటికి డ్రైనేజీ సదుపాయం లేక మురుగునీటిని జలాశయాల్లో కలుపు తున్నారు. అలాంటి నీరు నగరంలో తాగడానికి ఇస్తోంటే సీఎం గా వైఫల్యం చెందినట్టు కాదా? చెరువులు, కుంటలు, నాలాలను చెరబట్టడం వల్ల వరదలు వచ్చి బస్తీల్లోని పేదల ఇళ్లను ముంచెత్తుతున్నాయి.



మున్నేరు వాగుతో ఖమ్మంలో, భారీ వర్షాలతో వరంగల్, హైదరాబాద్‌లలో, అటు ఏపీలో కృష్ణానది ఒడ్డు న.. ఇలా ఏ ప్రాంతమైనా వరద నీరు వెళ్లే వీల్లేక జనం నరకం అనుభవిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వల్లే ఇలాంటివి జరుగుతున్నాయి. వాటిని తొలగించేందుకు హైడ్రాను ఏర్పాటు చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లోని అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించడానికి పథకం ఉంది. చెరువుల బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లలోని, నాలాలపై ఉన్న ఆక్రమణలను మాత్రం క్రమబద్ధీకరించడానికి వీల్లేదు. ఈరోజు కాకపోయినా రేపైనా వాటిని తొలగిస్తాం.

**పోలీసుల పిల్లలకు ఉచిత విద్య..**

సైనిక్ స్కూళ్ల తరహాలో రాష్ట్ర పోలీసుల పిల్లలకు ప్రత్యేకంగా వరంగల్, హైదరాబాద్‌లలో రెండు రెసిడెన్షియల్ పాఠశాలలు ఒక్కోటి 50 ఎకరాల్లో ఏర్పాటు - మిగతా 2వ పేజీలో

# నష్టం రూ.9 వేల కోట్లపైనే..

### కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదన

**హైదరాబాద్:** తెలంగాణలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 2వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా రూ.9 వేల కోట్లకుపైనే నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. బాధితులను ఆదుకోవడానికి ఉదారంగా సాయం అందించాలని విన్నవించింది. సూర్యాపేట, నల్గొండ, వరంగల్, మహబూబాబాద్, ములుగు, ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మొత్తం ఎనిమిది రంగాలు తీవ్ర ప్రభావానికి గురైనట్లు వెల్లడించింది. ఖమ్మం, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, మహబూబాబాద్, మధిర పట్టణాల్లో కాలనీలు, బస్తీలు, లోతట్టు ప్రాంతాలు మునిగి ప్రజాజీవనం అస్తవ్యస్తమైనట్లు వివరించింది. ప్రాథమిక నష్టాన్ని రూ.5,438 కోట్లుగా అంచనా వేయగ్గా... వాస్తవ అంచనాలు దానికి రెట్టింపు ఉన్నట్లు తెలిపింది. ఇప్పటివరకు 35 మంది చనిపోయారని, 28,869 ఇళ్లు కూలిపోయాయని, 17,916 మంది నిరాశ్రయుల య్యారని, 75,097 పశువులు మృతి చెందాయని వివరించింది. వరద నష్టాల పరిశీలనకు కేంద్ర హోంశాఖ సహాయ కార్యదర్శి కర్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం రాష్ట్రానికి చేరుకుంది. సచివాలయంలో వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించింది. తర్వాత సీఎస్ శాంతికుమారి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైంది. వారికి రాష్ట్ర విపత్తు నివారణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్‌తోపాటు వ్యవసాయ, రోడ్లు,



భవనాలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, ఇంధన, పశు సంవర్ధక, అటవీ శాఖల ఉన్నతాధికారులు నష్ట వివరాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

**వేగంగా స్పందించి ప్రాణనష్టాన్ని తగ్గించాం**

కేంద్ర బృందంతో సమావేశమైన సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ... "అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ చేసిన హెచ్చరికలను అందుకుని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. వేగంగా చర్యలు తీసుకోవడంతో ప్రాణనష్టం తగ్గించగలిగాం. సీఎం, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు - మిగతా 2వ పేజీలో

## ఫీజుల నియంత్రణకు కమిటీ!

### కోచింగ్ సెంటర్ల నియంత్రణకు కేంద్ర మార్గదర్శకాలు

### ఇంజినీరింగ్ కళాశాలలుగా 9 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలు

### కాలేజ్ సర్వీస్ కమిషన్‌పై మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చ






## 2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

### మా విజయాన్ని రేవంత్, కేసీఆర్, ఒవైసీ అడ్డుకోలేరు

### జీహెచ్ఎంసీ మేయర్ పదవినీ కైవసం చేసుకుంటాం

**రాయదుర్గం (హైదరాబాద్):** రాష్ట్రంలో 2028లో బీజేపీని అధికారంలోకి తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి జరిగే ఎన్నికలు బీజేపీ గెలుపే - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 12 సెప్టెంబర్, 2024

# కాంగ్రెస్ ప్రచారానికి వాల్మీకి స్కామ్ డబ్బు

## నిధులను దారిమళ్లించిన నేతలను శిక్షించాలి: కేటీఆర్



**హైదరాబాద్:** కర్ణాటకలో గిరిజన సంక్షేమానికి ఖర్చు చేయాల్సిన సొమ్మును కాంగ్రెస్ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం వాడుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆరోపించారు. వాల్మీకి స్కామ్‌గా చెప్తున్న ఈ కుంభకోణంలో నిధులను దారి మళ్లించి వాడుకున్న కాంగ్రెస్ నేతలను శిక్షించాలని బుధవారం 'ఎక్స్'వేదికగా ఆయన డిమాండ్ చేశారు. 'వాల్మీకి కుంభకోణంలో కాంగ్రెస్ నేత, కర్ణాటక మాజీ మంత్రి బి.నాగేంద్రను కీలక సూత్రధారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన చార్జ్‌షీట్‌లో నిర్ధారించింది. కర్ణాటక మహర్షి వాల్మీకి షెడ్యూల్డ్ ట్రైబ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన రూ.187 కోట్లు కాంగ్రెస్ మంత్రి చేతుల మీదుగా దారి మళ్లాయి. ఆ సొమ్మును తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇటీవలి లోక్‌సభ ఎన్నికల కోసం ఉపయోగించింది. ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఉపయోగించిన రూ.20 కోట్ల నగదు కాంగ్రెస్ కీలక నాయకుడి అనుచరుడిదే అని తేలింది. ఈ స్కామ్‌లో హైదరాబాద్‌కు చెందిన బిల్డర్ సత్యనారాయణ వర్మ ప్రధాన నిందితుడు. తెలంగాణకు చెందిన ఇద్దరు కీలక కాంగ్రెస్ నేతలకు సత్యనారాయణ వర్మ అత్యంత సన్నిహితుడు. ఇతనికి సంబంధించిన వ్యాపారంలోనూ ఇక్కడి కాంగ్రెస్ నేతలు భాగస్వాములుగా ఉన్నట్టు అనుమానాలు ఉన్నాయి. అవినీతిని పెంచి పోషించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే కాంగ్రెస్ అసలు సిసలు నైజం. దర్యాప్తు సంస్థలు వాల్మీకి స్కామ్‌లో నిజాలు నిగ్గు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలి..'అని కేటీఆర్ డిమాండ్ చేశారు. లోతుగా విచారణ జరి పితే తెలంగాణ కాంగ్రెస్‌లోని పెద్ద నాయకుల పేర్లు బయటకు వస్తాయని అన్నారు.

**'నారీ న్యాయ్'కు ఇదేనా నిర్వచనం?**

'సంచలనం సృష్టించిన కథువా రేప్ కేసులో నిందితులకు మద్దతుగా నిలిచిన లాల్ సింగ్ అనే వ్యక్తికి కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్ ప్రకటించడం సిగ్గుచేటు. నారీ న్యాయ్ అంటూ గొప్పలు చెప్పే కాంగ్రెస్ రేపిస్టులను సమర్థించిన వ్యక్తికి సీటును కేటాయిం చింది. 'నారీ న్యాయ్'కు కాంగ్రెస్ చెప్పే నిర్వచనం ఇదేనా?' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# 2028లో తెలంగాణలో బీజేపీదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా ఉంటాయని, వార్ వన్‌సైడ్ ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీ లు కలిసి పోటీచేస్తాయని, అయినా బీజేపీకి తిరుగుండదని చెప్పారు. తమ విజయాన్ని రేవంత్‌రెడ్డి, కేసీఆర్, ఒవైసీ అడ్డుకోలేరని, ఎంఐఎం పార్టీని ఆనవాళ్లు లేకుండా చేస్తామన్నారు. ఎంఐఎంను తెలంగాణ నుంచి తరిమికొడతామని పేర్కొన్నారు. ఏదేమైనా వచ్చే ఎన్నికల్లో అటు రాష్ట్రంలో, ఇటు జీహెచ్ఎంసీలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బండి సంజయ్ శేరిలింగంపల్లిలోని గౌలిదొడ్డిలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలను ప్రజలు మర్చిపోయేలా చేసేందుకు హైడ్రాతో హైడ్రామా చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం బీజేపీ నాయకులపై అనేక కేసు లు పెట్టిందని, రౌడీషీట్లు ఓపెన్ చేసిందని చెప్పారు. తనపై 109 కేసులు పెట్టారని, 14 సార్లు జైలుకు పంపారన్నారు. అలాంటి కేసీఆర్‌ను వదిలిపెడ్తామా అని ధ్వజమెత్తారు.

**రాష్ట్రంలో 50 లక్షల మందికి సభ్యత్వం**

దేశంలో 10 కోట్ల మందికి, రాష్ట్రంలో 50 లక్షల మందికి సభ్యత్వం చేయించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని బండి చెప్పారు. ప్రతి రాజకీయ నాయకుడు ఒక్కసారైనా ప్రజాప్రతినిధిగా మారాలని, అందుకోసం పార్టీ సభ్యత్వం చేయించాలన్నారు. హైదరాబాద్‌లో, రంగారెడ్డి జిల్లాలోని 22 డివిజన్లలో అధికంగా చేయించాలనే తపనతో అందరూ పోటీ పడాలని పిలుపునిచ్చారు.

# నష్టం రూ.9 వేల కోట్లపైనే..

(మొదటి పేజీ తరువాయి)

క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టేందుకు అవసరమైన నిధులను ఉదారంగా అందించండి. ఈ మేరకు మార్గదర్శకాలను రూపొందిం చండి. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్డీఆర్ఎఫ్‌తో సమానంగా రాష్ట్రం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర సదుపాయాలను కల్పించడానికి జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఎన్డీఎంఏ) ద్వారా సాయం అందించాలి" అని విన్నవించారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె.రామకృష్ణారావు, వికాస్‌రాజ్, పురపాలక, పశుసంవర్ధక శాఖల ముఖ్య కార్యదర్శులు దానకిశోర్, సవ్యసాచి ఘోష్, గృహనిర్మాణ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఆ చెట్లు ఎలా కూలాయి?**

పవర్ పాయింట్ ప్రజంటేషన్ సందర్భంగా రాష్ట్ర విపత్తు నివారణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్... ఏటూరునాగారం అడవిలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో చెట్లు కూలిన సంఘటనను, పర్యావరణ విపత్తును ప్రస్తావించారు. దీనిపై కేంద్రబృందం స్పందిస్తూ... ఆ చెట్లు కూలడానికి మూలకారణాన్ని తెలుసుకునేందుకు సమగ్ర అధ్యయనం చేయాలని సూచించింది.

# టెకీల 'రేవ్' పార్టీ..! భగ్నం చేసిన పోలీసులు




**హైదరాబాద్:** నగరంలో డ్రగ్స్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా ఐటీ ఏరియా గచ్చిబౌలిలో ఎస్ఓటీ పోలీసులు రేవ్ పార్టీని భగ్నం చేశారు. ఐటీ ఉద్యోగులే ఓ గెస్ట్‌హౌజ్‌లో రేవ్‌పార్టీని నిర్వహించినట్లు తెలుస్తోంది. పార్టీలో పాల్గొన్నవారిలో 8 మంది అమ్మాయిలు,12 మంది అబ్బాయిలు ఉన్నారు. వీరి వద్ద నుంచి స్వల్పంగా గంజాయి, మద్యం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పార్టీలో పాల్గొన్న వారిని ఎస్ఓటీ పోలీసులు గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. రేవ్ పార్టీపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పార్టీ నిర్వహించిన వారికి, పాల్గొన్న వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డ్రగ్స్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టిన విషయం తెలిసిందే.

# చెరువులను చెరబడితే జైలుకే..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తాం. హైదరాబాద్‌లో గ్రేహౌండ్స్ కోసం కేటాయించిన భూమిలో పాఠశాలకు స్థలం ఇస్తాం. 6వ తరగతి నుంచి పీజీ వరకు, డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యేందుకు ఉచిత విద్య అందిస్తాం. రాబోయే రెండేళ్లలో స్కూల్ ఏర్పాటయ్యేలా దస్త్రం సిద్ధం చేయాలని డీజీపీని ఆదేశి స్తున్నా. హోంగార్డు నుంచి డీజీపీ వరకు హోదా ఏదైనా.. అం దరి పిల్లలు ఒకే దగ్గర చదవాలి. అప్పుడే అంతరాలు తగ్గుతాయి. శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సైలు ఉత్తమ పనితీరుతో ప్రజల్లో విశ్వాసం కల్పించాలి. ఎవరైనా గంజాయి మాట ఎత్తాలన్నా.. డ్రగ్స్ గురించి ఆలోచించాలన్నా.. చెరువులు, నాలాలు చెరబట్టా లనుకున్నా.. వారిలో వణుకు పుట్టేలా పనిచేయాలి. పరేడ్‌లో కమాండర్‌గా భాగ్యశ్రీ ప్రదర్శించిన నైపుణ్యం, మిగిలినవారిని చూశాక డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతారని సంపూర్ణ విశ్వాసం కలిగింది.




సాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితులతో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి. నేరగాళ్లతో కఠినంగానే వ్యవహరించాలి' అని రేవంత్ అన్నారు.

**ఎస్సైలు వెన్నెముక లాంటివారు: డీజీపీ**

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు ఎస్సైలు వెన్నెముక లాంటివారని డీజీపీ జితేందర్ అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ నేరాలను నియంత్రించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, విజిలెన్స్ డైరెక్టర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లు సీవీ ఆనంద్, అవినాశ్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

**పోలీసు శాఖ రూ.11.6 కోట్ల విరాళం**

రాష్ట్రంలో వరద బాధితుల సహాయార్థం పోలీసు శాఖ భారీ విరాళం ప్రకటించింది. రాష్ట్ర పోలీసుల ఒకరోజు వేతనం రూ.11.6 కోట్లను విరాళంగా ఇస్తున్నట్లు సంఘం ప్రకటించింది. ఈమేరకు డీజీపీ జితేందర్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవిగుప్తా, తెలంగాణ పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్‌లు సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కు అందించారు. కార్యక్రమంలో తెలంగాణ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి, ప్రతినిధి భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణకు కమిటీ!

**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఫీజుల నిర్ధారణ, నియంత్రణకు కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. కోచింగ్ సెంటర్ల నియంత్రణపై కేంద్రం మార్గదర్శకాలను అమలు చేయాలని అధికారులను ఆదేశించింది. విద్యారంగంలో సంస్కరణలపై ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఛైర్మన్‌గా నియమితులైన మంత్రివర్గ ఉపసంఘం తొలి సమావేశం సచివాలయంలో బుధవారం మధ్యాహ్నం నిర్వహించారు. కమిటీ సభ్యురాలు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. విద్యాశాఖ కార్యదర్శి దాదాపు 40 అంశాలను వివరించారు. కొన్ని అంశాలపై ప్రాథమికంగా నిర్ణయం తీసుకోగా.. మరికొన్నింటిపై నివేదికలు సమర్పిం చాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. బీటెక్ కంటే కొన్ని పాఠశాలల్లో ఎల్‌కేజీ ఫీజు అధికంగా ఉందని సీతక్క పేర్కొన్నారు. మహిళలపై అత్యాచారాలు, వేధింపుల ఘటనలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందని, మహిళలపై అరాచకాలకు పాల్పడితే ఎలాంటి శిక్షలుంటాయో పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని ఆమె సూచించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజు నియంత్రణ ఎందుకు ఆగిపోయిందని శ్రీధర్‌బాబు అధికారులను ప్రశ్నించారు. వాటిలో ఫీజులను నిర్ణయించడం, నియంత్రించడంపై కమిటీని నియమించే యోచనలో ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు. ఇంజినీరింగ్, మెడిసిన్ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇస్తున్న కొన్ని సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా జూనియర్ కళాశాలలను నడుపుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి, విద్యాశాఖ అదనపు కార్యదర్శి లలిత, ఇంటర్ బోర్డు సంచాలకురాలు శ్రుతి ఓజా, పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకుడు కె.లింగయ్య, ఎస్‌సీఈఆర్‌టీ సంచాలకుడు జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ విద్యావిధానంపై సుదీర్ఘ చర్చ**

నూతన జాతీయ విద్యావిధానంపై సమావేశంలో చాలా సేపు చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో కొన్ని ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి? అంశాలన్నీ అమలు చేస్తే జరిగే మంచి ఏమిటి.. నష్టం ఏమిటో వివరిస్తూ.. పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కమిటీ ఆదేశించింది. ఒకటో తరగతిలో చేరాలంటే ఆరేళ్లు దాటి ఉండాలని విద్యా విధానం చెబుతోందని, దానిపై స్పష్టతకు రావాలని సూచించారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలతోపాటు విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులు, ఆచార్యుల నియామకానికి కాలేజ్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు, ఎంఈవో, డీఈవో తదితర పోస్టులు భారీగా ఖాళీగా ఉండటంపైనా ఉపసంఘం చర్చించింది.

**ఇవీ నిర్ణయాలు.. ఆదేశాలు..**

- విద్యార్థులు లేని 1,600 పాఠశాలల్లోని ఉపాధ్యాయులను ఇతర స్కూళ్లకు బదిలీ చేయాలి.
- రాష్ట్రంలో 9 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజినీరింగ్ కళాశాలలుగా ఉన్నతీకరించాలి. వాటిలో మాసబ్‌ట్యాంకు, రామంతాపూర్, సికింద్రాబాద్, కులీకుతుబ్‌షా, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, కొత్తగూడెం కళాశాలలు ఉన్నాయి.
- అన్ని పాఠశాలలు, కళాశాలల్లో డిజిటల్ తరగతి గదుల ఏర్పాటుకు ఆదేశం.
- డిగ్రీ కళాశాలల్లోని పబ్లిక్ పాలసీ కోర్సు విద్యార్థులకు ఏడాదిపాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వద్ద ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం కల్పిస్తారు. తద్వారా వారికి ప్రభుత్వ పాలనపై అవగాహన పెరుగుతుంది.
- బీకాం, బీబీఏ, ఎంబీఏ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) సంస్థల్లో శిక్షణ ఇప్పించాలని నిర్ణయం.
- ఆర్‌జీయూకేటీలో బయోసైన్స్, ఫార్మా కోర్సులను వచ్చే ఏడాది నుంచి ప్రవేశపెట్టాలని, పాఠ్యాంశాలు రూపొందించాలని ఆదేశం.
- డీఈవోల కార్యాలయాల్లో ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్) అమలు చేయాలని ఆదేశం.

# 'యాదాద్రి'లో డిసెంబర్‌లోగా విద్యుదుత్పత్తి


## డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క



**నల్లగొండ:** వచ్చే ఏడాది మార్చి 31 నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని అన్ని యూనిట్ల (ఐదు)లో విద్యుదుత్పత్తి ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. వచ్చే డిసెంబర్ నాటికి మూడు యూనిట్ల ద్వారా 2,400 మెగావాట్ల విద్యుదుత్పత్తిని ప్రారంభించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నా రు. మిగతా రెండు యూనిట్లలో మార్చి 31 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తామని చెప్పారు. బుధవారం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ రెండో యూనిట్ ఆయిల్ సింక్రనైజేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాంట్ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.

**బొగ్గు రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు..**

మార్చి 31కి విద్యుదుత్పత్తిని ప్రారంభించేందుకు సివిల్ పనులతోపాటు రైల్వే లైన్, రోడ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు భట్టి చెప్పారు. బొగ్గు రవాణా వ్యయాన్ని తగ్గించేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇదే వేగంతో ప్రాజెక్టు పనులు పూర్తిచేసి యూనిట్ విద్యుత్తును రూ.6.35కు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు భూనిర్వాసితులకు భూసేకరణ నిధులతోపాటు, ప్రాజెక్టులో ఉద్యోగాలు కల్పిస్తామని, ఇచ్చిన మాట ప్రకారం వారి కుటుంబాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. 2015 జూన్ 8న థర్మల్ పవర్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన జరగ్గా, 2017 అక్టోబర్‌లో పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. 2020 అక్టోబర్ నాటికి 2 యూనిట్లు, 2021 నాటికి మూడు యూనిట్లు పూర్తి చేయాలని చేయాల్సి ఉన్నా.. చేయలేదన్నారు. దీంతో ఇప్పుడు ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆర్థిక భారం పడిందని పేర్కొన్నారు. దీనికి ప్రధాన కారణం గత ప్రభుత్వ చిత్తశుద్ధి లోపమేనని మండిపడ్డారు. గత ప్రభుత్వం 50 శాతం దేశీయ బొగ్గును, 50 శాతం విదేశీ బొగ్గును వినియోగించాల్సి ఉండగా, దానికి విరుద్ధంగా నూటికి నూరు శాతం దేశీయ బొగ్గును వినియోగించిందని, దీంతో పర్యావరణ వేత్తలు కేసు వేశారన్నారు. అందువల్లే ఎన్జీటీ క్లియరెన్స్‌ను సస్పెండ్ చేసిందని వివరించారు. అప్పటి ప్రభుత్వం తగిన చర్యలు చేపడితే ఆలస్యమయ్యేది కాదని చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఎన్జీటీ క్లియరెన్స్‌ను తీసుకోవడం తోపాటు, ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. తద్వారానే ఆయిల్ సింక్రనైజేషన్ చేసే స్టేజీకి తెచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. పవర్ ప్లాంట్ పనులను గత ప్రభుత్వం ఆలస్యం చేసిందని, తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పనులను పూర్తి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జెన్‌కో ఎండీ రోనాల్డ్ రోస్, నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ పాల్గొన్నారు.





# సీఎం సహాయనిధికి పవన్ కల్యాణ్ రూ.కోటి విరాళం

వరద బాధితులను ఆదుకునేందుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముందుకొచ్చారు. తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.కోటి విరాళాన్ని ప్రకటించారు. జూబ్లీహిల్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో బుధవారం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రూ.కోటి చెక్‌ను రేవంత్‌కు ఆయన అందజేశారు.

# చీర, గాజులు పంపిస్తా.. వేసుకొని తిరగండి

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 11:** తెలంగాణలోని పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని, హైకోర్టు తీర్పు నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయించిన ఆ పదిమంది ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం ఉంటే.. స్పీకర్ నిర్ణయానికి ముందే రాజీనామా చేయాలన్నారు. లేదంటే ఆ పదిమందికి చీరలు, గాజులు కొరియర్ చేస్తా.. వేసుకొని తిరగండి అంటూ ఎద్దేవా చేశారు.

# లిక్కర్ కేసు: కోర్టుకు వర్చువల్‌గా హాజరైన కవిత



**ఢిల్లీ:** లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌పై విచారణ సెప్టెంబర్ 25కు వాయిదా పడింది. బుధవారం (సెప్టెంబర్11) ఈ విషయమై ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు జడ్జి కావేరి బవేజా విచారణ జరిపారు. ఈ విచారణ కోసం లిక్కర్ కేసు నిందితులు ఎమ్మెల్సీ కవిత, మనీష్ సిసోడియా ఇతర నిందితులు వర్చువల్‌గా హాజరయ్యారు. లిక్కర్ కేసులో ఈడీ, సీబీఐ కేసులు ఎదుర్కొంటున్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఎమ్మెల్సీ కవితకు ఇటీవలే సుప్రీంకోర్టులో బెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఢిల్లీ సీఎం, ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇప్పటికీ జైలులోనే ఉన్నారు. ఈయన బెయిల్ పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణలో ఉంది. సీబీఐ కేసులో బెయిల్ కోసం కేజ్రీవాల్ ఎదురుచూస్తున్నారు.

# కేసీఆర్ కల అది.. మెడికల్ కాలేజీలకు కేంద్రం అనుమతి సంతోషం: హరీష్ రావు

**హైదరాబాద్:** కేసీఆర్ మంజూరు చేసిన మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించడం సంతోషించదగ్గ విషయమని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా వెల్లడించారు. యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ సహా గత నెలలో మెడికల్ కాలేజీల అనుమతి పొందిన ములుగు, నర్సంపేట్, గద్వాల్, నారాయణపేట్ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తాజా అనుమతులతో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైందన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. దేశంలోనే రికార్డ్ నెలకొల్పిందన్నారు. ఈ ఏడాదికి సంబంధించి మొత్తం 8 మెడికల్ కాలేజీలు ఏర్పాటు కోసం గత కేసీఆర్ సర్కార్ నిధులు, భూ కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 8 కాలేజీలకు గాను కేవలం నాలుగు మెడికల్ కాలేజీలకు మాత్రమే గత నెల ఎన్ఎంసీ నుంచి అనుమతులు లభించాయని వెల్లడించారు.

# ఓయూలో పి డి ఎస్ యూ 50 వసంతాల లోగో ఆవిష్కరణ




సికింద్రాబాద్, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాల ప్రభావంతో ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రోగ్రెసివ్ డెమోక్రసీ స్టూడెంట్ యూనియన్ ( పిడిఎస్యూ) పురుడు పోసుకుందని పిడిఎస్యు జాతీయ కన్వీనర్ ఎం రామకృష్ణ పేర్కొన్నారు.

పి డి ఎస్ యు 50 వసంతాల సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద బుధవారం లోగో, పోస్టర్ లను ఆవిష్కరించారు. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఓయూ కంప్యూటర్ విభాగం డీన్ ప్రొఫెసర్ వెంకట దాస్, పిడిఎస్యు జాతీయ కన్వీనర్ ఎం రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉస్మానియా అరుణ తార కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తోపాటు అనేకమంది ప్రగతిశీల విద్యార్థులు నూతన సమాజ స్థాపన కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని చెప్పారు. వారు అందించిన ఉద్యమాల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థులు సమా సమాజ స్థాపన కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. దేశంలో బ్రిటీష్ ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుందని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన, హేతుబద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారని మండిపడ్డారు. తార్కిక జ్ఞానాన్ని పెంపొందించ వలసిన విశ్వవిద్యాలయాలు చిలక జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలు సిలబస్ గా తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను బ్రాహ్మణ అగ్రహారాలుగా మారుస్తున్నారని విమర్శించారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా, అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జాతీయ నాయకులు విజయ్ ఖన్నా, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. సాంబ, ఎపి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎండీ రఫీ , ఎస్ .కిరణ్ కుమార్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. అప్పారావు, పివోడబ్ల్యూ రాష్ట్ర నాయకులు సరళ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ గణేష్ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్ లోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దగ్గర శంకర్ అగర్వాల్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. న్యూ భారత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో సీడి వెంకట్ అధ్వర్యంలో ఓల్డ్ భారత్ నగర్ లో గాజుల గౌరేష్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

### ఆదిభట్ల ఏఎస్ఐ సోమయ్య

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్11 (వాయిస్ టుడే) సైబర్ నేరాలపై విద్యార్థులు, యువతి, యువకులు, అప్రమత్తంగా ఉండాలని ఆదిభట్ల ఏఎస్ఐ సోమయ్య సూచించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని టిసిఎస్ పరిసర కాలనీలలో పర్యటించారు. సైకిల్స్ పై పెట్రోలింగ్ నిర్వహించి విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఎస్ఐ సోమయ్య మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రతి ఒకరు సహకరించాలన్నారు. మహిళల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు అనేక నూతన చట్టాలను తీసుకోచ్చాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయాలు, ఆకతాయి వ్యక్తుల ఆగడాలతో పాటు చైన్ స్నాచింగ్, సైబర్ నేరాలకు పాల్పడితే, పోలీసులకు సమాచారం చేరవేస్తే తక్షణమే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నేరాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల పోలీసులు పాల్గొన్నారు.

## వినాయకుని పూజలు ఘనంగా నిర్వహించిన యూత్ సభ్యులు



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే) బోరబండ ఎన్ ఆర్ ఆర్ పురం సైడ్ వన్ కాలనీ యూత్ సభ్యులు వినాయక ఉత్సవం ఘనంగా నిర్వహించారు. యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు ఎన్ ఆర్ ఆర్ పురం సైడ్ వన్ కాలనీ వాసులు మరియు గ్రూప్ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్11 (వాయిస్ టుడే) బుధవారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ లో ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే. నియోజకవర్గ పరిధిలోని యాచారం మండలం, మంథన్ గౌరెల్లి, కొత్తపల్లి, మేడి పల్లి, ధర్మన్న గూడ గ్రామాలకు చెందిన పలువురి లబ్ధిదారులకు సుమారు రెండు లక్షల 38వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి వెళ్లే గణనాధుల నిర్వాహకులు ట్రాఫిక్ సూచనలు పాటించాలి

### ఈస్ట్ జోన్ ఏసిపి సంపత్ కుమార్



సికింద్రాబాద్, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): వినాయక విగ్రహాలు నిమజ్జనానికి బయలు దేరుతున్న క్రమంలో గణనాధుల నిర్వాహకులు ట్రాఫిక్ సూచనలు పాటించాలనీ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి సంపత్ కుమార్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ చిలకలగూడ గ్రౌండ్ వినాయక మండపం, జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్మించిన కృత్రిమ నీటి కొలనులను, జోన్ పరిధిలోని వినాయక మండపాల సందర్శన చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ సిహెచ్ శ్రీనివాసులు తో కలిసి చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ విభాగం పరిధిలో సుమారుగా 2058 వినాయక విగ్రహాలు కొలువు దీరాయని అన్నారు. అధికంగా ఒక చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నే 716 విగ్రహాలు కొలువు దీరగా 20 ఫీట్ల విగ్రహాలు నాలుగు 14 ఫీట్ల విగ్రహాలు 60 ఉన్నాయని తెలిపారు. వినాయక విగ్రహ మండపాల నిర్వాహకులు నిమజ్జనం వేల తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కలిగించకుండా వెళ్లాలనీ, విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం సజావుగా సాగేలా మండపాల నిర్వాహకులు చర్యలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ట్రాఫిక్ సీఐ సిహెచ్ శ్రీనివాసులు,ఎస్ఐలు ఏఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లిబీ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే) ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నియమితులైన శుభ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలవతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చైర్మన్ ఆరెకపూడి గాంధీని అభినందించారు. నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, పృథ్వి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## ఆడమ్స్ హెవెన్‌లో పూజలు అందుకుంటున్న గణనాథుడు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని తార్నాక స్ట్రీట్ నెంబర్ 10లోని ఆడమ్స్ హెవెన్ లో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు విజయేందర్ లాషియల్, మే వైలెట్ లాషియల్, సీజల్ లాషియల్, అన్స్ లాషియల్, షియా లాషియల్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమం చేపడుతున్నారు. ఈ సందర్భంగా విజయేందర్ లాషియల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి గణేష్ నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ వేడుకలకు కాలనీ వాసులు పాల్గోని వినాయకుడికి పూజలు నిర్వహిస్తారని చెప్పారు. 9రోజుల పాటు జరిగే నవరాత్రులు సందర్భంగా విద్యార్థులు, యువత వివిద సాంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. మండపంలోని గణేషుని దర్శనానికి వచ్చే భక్తులకు 9రోజుల పాటు అన్నదానం కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి కూడా స్వచ్ఛందంగా వాలంటీర్లు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్ రెడ్డి, నరేష్, శశాంక్, కే నరేష్, శ్రీనివాసు, రాజు, వెంకట్, శ్యామ్, రాజేష్, మోహన్, రాజి రెడ్డి, వంశీ, జి బాబు, శ్రీనివాస్, శ్రీకాంత్, నరేష్, అఖిల్, బాలు తోపాటు కాలనీ వాసులు తదితరులు పాల్గోన్నారు.



## ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి ఏసిపి ఎస్ చక్రపాణి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి ఏసిపి ఎస్ చక్రపాణి, సిఐ ఎలక్షన్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి, సూర్య నాయక్, ఉప్పల్ ఎక్సైజ్ సీఐ ఓంకార్, చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ టీయూడబ్ల్యూజే ఐజేయు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి, మల్కయ్య ఉప్పల్ జర్నలిస్టు ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు, ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## "గా" ఫౌండేషన్ ఆధ్వర్యంలో జి అంతయ్య అంజమ్మ ఆధ్వరంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 11( వాయిస్ టుడే) : బోరబండ డివిజన్ వినాయక నగర్ లో "గా (జిన్ కుంట్ల అంతయ్య అంజమ్మ") ఫౌండేషన్ అధ్యక్షుడు జీ లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో గణనాధుని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన బోరబండ కార్పొరేటర్ సతీమణి హబీబా సుల్తానా మరియు బోరబండ మాజీ కార్పొరేటర్ వనజా లక్ష్మణ్ గౌడ్ వారి కుటుంబ సభ్యులు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాధుని పూజ నిర్వహించి ప్రజలతో అన్నదాన కార్యక్రమం.. వనం సంగీత యాదవ్



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 11( వాయిస్ టుడే) సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ గ సోమాజిగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల కాలనీ అసోసియేషన్ వారి పిలుపు మేరకు ముఖ్య అతిధి గా హాజరై గణనాధునికి పూజ కోసం వచ్చినవారికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ ..




జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే) బోరబండ సాయిబాబా నగర్ బస్తీలోని తలసిమియా వ్యాధిగ్రస్తుల కొరకు మరియు ఖమ్మంలో నిరుపేద ప్రజల కొరకు రక్త దాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. రక్తదానం చేసిన వారికి సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కూడా అందించారు. .ఈ కార్యక్రమం బస్తీ అధ్యక్షుడు రమేష్ శోభన్ బాబు సునీత ఆధ్వర్యంలో 50 మంది రక్తదానం చేశారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నవీన్ నాయక్ ఉదయ్ భాస్కర్ రవిచంద్ర అనిత వంశీ పాల్గొన్నారు.



## గ్రేటర్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

### డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్రెడ్డి

### పారిశుద్ధ్య కార్మికులకు చెత్త తరలింపు తోపుడు బళ్ల పంపిణీ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): గ్రేటర్ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్రెడ్డి పిలుపునిచ్చారు. దీనికోసం ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సమకూర్చిన చెత్త తరలింపు తోపుడు బళ్లు (వీల్ బారో ఫ్రేమ్) ను పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలకు పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. నూతన తోపుడు బళ్ల ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు కొంత శ్రమ తగ్గి, చెత్త తరలింపు సులభతరం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుభాష్, శానిటేషన్ డీఈ వెంకటేశ్, ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఎలు, జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని మంత్రికి వినతి

### టీ.జీ. ఆల్ యూనివర్సిటీస్ నాన్టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న నాన్టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యాశాఖకు త్వరలోనే మంత్రి వస్తారని, అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని దామోదర్ చెప్పారని వివరించారు. తాము ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని గుర్తు చేశారు. వర్సిటీ అభివృద్ధిలో తమ పాత్రనే ఎక్కువగా ఉందని చెప్పారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చినా వర్సిటీలలో అది అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానురాను ఉద్యోగుల పదవీ విరమణ అవుతుండడంతో కాంట్రాక్ట్ ఉద్యోగులపై పనిభారం ఎక్కువవుతోందని వాపోయారు. తక్షణమే తమను పర్మనెంట్ చేసి, తమ కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ ప్రెసిడెంట్లు పి. సుదేశ్, రాము మైలారం, వైస్ చైర్మెన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ను సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు

కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి రోడ్డు నెంబర్ -2 , ధనలక్ష్మి సెంటర్ చత్రపతి ధర్మ రక్షణ సేన వారి ఆధ్వర్యంలో గణేష్ చతుర్థి ఉత్సవాల కమిటీ మరియు బీజేపి బాలాజీ నగర్ ప్రధాన కార్యదర్శి కె. వేణుగోపాల్ వారి ఆహ్వానం మేరకు విఘ్నేశ్వరుని పూజ మరియు అన్నదాన కార్యక్రమములో పాల్గొన్న కూకట్పల్లి జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పూజా కార్యక్రమం అనంతరం శాలువాలతో కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సిహెచ్ .చరణ్ తేజ, హరీష్ ,జగన్ ,కృష్ణారెడ్డి ,చిరంజీవి పాల్గొన్నారు.

## గణనాధుని పూజల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే) బోరబండ వినాయక్ నగర్ లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ విచ్చేసి మహా గణనాథుడికి ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# సనాతన ధర్మమే నిజమైన ధర్మం సంస్కృతి సేవల అభినందనీయం

### కె.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు



కూకట్ పల్లిబీ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే): సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని కె.పి.హెచ్.బి. పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరు ఉందని, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ లో కె.పి.హెచ్.బి. కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక సాంప్రదాయ బద్దంగా నృత్యాలు చేశారు. రంగురంగుల హరివిల్లును వెదజల్లే విధంగా ఏర్పాటు చేసిన లైట్ల మధ్యన చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని కట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడని వినాయక పర్వ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు వినాయకుల వద్ద భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని సూచించారు. సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఇతర మతాలను గౌరవించాల్సిన బాధ్యత పౌరుల పైన ఉందన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారు బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. కె.పి.హెచ్.బి. కాలనీలో సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి వినాయక నవరత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంప్రదాయ నృత్యం చేసిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావుకు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకల్, దేవ సహాయం రవి, రాజేష్ గౌడ్,అరవింద్ రెడ్డి, నలినీకాంత్, లుంగీరాజు, రాజు ముదిరాజు, శేషగిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

### మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లిబీ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ, ఏ ఎస్ రాజు నగర్, నాగార్జున ఎనక్లెవ్ కాలనీలలో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన వినాయక మండపల వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమాలలో స్థానిక నాయకులు, కాలనీవాసులు, మండపాల నిర్వాహకులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ కాలనీ వాసులు కృష్ణ , బి.ఎస్ ఎన్ సాయి యాదవ్, శంకర్, వెంకటేష్ గౌడ్, గిరి,తిమ్మరాజు రామకృష్ణ, జె శంకర్, విజేందర్, వరలక్ష్మి, నరేష్ ,లక్ష్మీ, చింటూ, వెంకటేష్, ఏ ఎస్ రాజు నగర్ కాలనీ వాసులు, వర్మ ,మూర్తి, శ్రవణ్, నాగరాజు, లక్ష్మీ పతి, శ్రీరామ్, నాగార్జున ఎనక్లెవ్ కాలనీ వాసులు కాట్రగడ్డ సత్యం , రవీందర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి ,గోపాల కృష్ణ , చిన్న రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, మరియు తదితరులు పాల్గొన్నారు.



### బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని గణనాథులను దర్శించి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు

కూకట్పల్లి : సెప్టెంబర్ 11(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని వినాయక నవరాత్రుల సందర్భంగా పరిధిలోని బాలాజీనగర్ కమ్యూనిటీ హాల్ లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొలువైయున్న గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు కేపీహెచ్బి కాలనీ రోడ్ నంబర్ 2 లో ఏకదంత యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని దర్శించుకుని, సర్వీస్ రోడ్డులో స్ట్రీట్ వెండోర్స్ అసోసియేషన్ వారిచే నెలకొల్పిన గణేషుని దర్శించుకునారు. . ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి వెంకటేష్ చౌదరి, సీనియర్ నాయకులు గోనే శ్రీనివాస్, కె.నాగరాజు, రవీందర్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేష్ గౌడ్, దూగురి ప్రకాష్, ఆరోగ్య రెడ్డి, జశ్వంత్, శ్రీనివాస్ రెడ్డి, రమణ, తిమ్మ రెడ్డి, విజయ్ గౌడ్, స్వరూప గౌడ్, కళ్యాణి, జాన్ మోసెస్, మరియు మిత్ర మండలి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు అన్నదానం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నదానం చేశారు. ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసం సమీపాన అభిమానులు కృష్ణ, నవీన్, సాత్విక్,రాజు, ప్రసాద్, శ్రీను,మహేందర్ తదితరులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం మధ్యాహ్నం అన్న ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు ఆయన కుమారుడు నిఖిల్ చంద్ర పలువురికి స్వయంగా కొసరి కొసరి వడ్డించారు.

## గ్లోబల్ కన్వెన్షన్ లో పాల్గొనే ప్రతినిధులందరికీ స్వాగతం



ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ తరఫున, ఆర్య వైశ్య సమాజంలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి మీ అందరికీ హృదయపూర్వక స్వాగతం తెలుపుతున్నాము. ఈ అంతర్జాతీయ సదస్సు నిజంగా ఒకటి కాని ఒకటి, ఇందులో గొప్ప వ్యాపార సదస్సు, మంత్రముగ్ధం చేసే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యోగ అవకాశాలు, వార్తాలేఖ ఆవిష్కరణ, యువజన కార్యక్రమాలు, ప్రతిష్ఠాత్మక అవార్డులు, స్టార్ట్-అప్ అవకాశాలు, వ్యాపార మార్పిడి అవకాశాలు, ప్రదర్శన స్టాల్లు, లక్కీ డ్రాలు, ప్రముఖులు, VVIPలు, టాప్ వ్యాపార నాయకులు మరియు ప్రపంచం నలుమూలల నుండి WAM నాయకుల సాన్నిధ్యం ఉంటుంది. ఈ కార్యక్రమం శ్రేయాస్ మీడియా యొక్క అసాధారణ ప్రదర్శనలను మరియు ప్రముఖ వ్యాఖ్యాతల ద్వారా నిర్వహించబడే కార్యక్రమాలను వాగ్దానం చేస్తుంది. ఇంకా అనేక విశేషాలు ఉండనున్నాయి. సెప్టెంబర్ 15న అబుదాబి, UAEలో జరగబోయే WAM గ్లోబల్ కన్వెన్షన్ కి మీ అందరినీ మనస్ఫూర్తిగా స్వాగతించడానికి ఎదురు చూస్తున్నాము.

మీరు సన్నద్ధం అవుతున్నప్పుడు, దయచేసి ఈ క్రింది విషయాలు సిద్ధంగా ఉంచుకోండి:

విమాన టికెట్లు, వీసా, స్థానిక కరెన్సీ, మెడికల్ కిట్, పాస్పోర్ట్, WAM యూనిఫారం, ప్రయాణ బీమా కాపీ, WAM ఐడీ కార్డ్, ప్రయాణ అవసరాలు

మీ అందరినీ త్వరలో కలవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము.

మీ అందరినీ ఆదరణతో ఎదురుచూసే, కౌటికె విఠల్
మీడియా చైర్మెన్ - గ్లోబల్ కన్వెన్షన్,అబుదాబి-2024,
కోర్ కమిటీ & ఫైనాన్స్ కమిటీ మెంబర్

# మూడు నెలల్లో కులగణన చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

### ఫలించిన జాజుల శ్రీనన్న పోరాటం..

### కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు...

### బీసీ సంక్షేమ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 11: బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటం పై హైకోర్ట్ ఇచ్చిన తీర్పుకు సంతోషం వ్యక్తం చేస్తు నర్సంపేట పట్టణంలోని జ్యోతిభాఫూలే ప్రాంగణం వద్ద బిసి ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.

అనంతరం నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించి హైకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇచ్చిందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన పూర్తి చేసేందుకు 2 నుండి 3 నెలల సమయం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును వివరణ కోరినట్లు సీజే అలోక్ ఆరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్కు తెలంగాణ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారని తదుపరి తీర్పును మూడు నెలలకు వాయిదా వేసిందని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిటిషన్ లో బీసీల గణన పూర్తయ్యే వరకు తెలంగాణలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచుల ఎన్నికలు నిర్వహించ వద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయకుండా స్టేట్ ఈసీకి ఆదేశాలు ఇవ్వాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరడం జరిగిందని, ఇట్టి పిటిషన్ ను విచారించిన కోర్టు మూడు నెలలకు వాయిదా వేసిందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఇచ్చిన మూడు నెలల గడువులో బీసీ గణన పూర్తి చేయాలని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్ చారి, చెన్నూరి రవి ముదిరాజ్, మరుపల వీరస్వామి కురుమ, బేతి భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గాండ్ల శ్రీనివాస్, కొలిపాక సుధాకర్, సంకటి శ్రీనివాస్ గౌడ్, ఆవుల పృధ్వీరాజ్, మర్రి క్రాంతి కుమార్, నీల సుధాకర్, కీర్తి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం గల పార్టీగా బిజెపి

## బిజెపి మహిళ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - నిర్మల దేవి



జమ్మికుంట సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): ప్రపంచంలో అత్యధిక సభ్యత్వం కలిగిన రాజకీయ పార్టీగా బిజెపి ఉన్నదని మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలా దేవి అన్నారు. బుధవారం రోజు జమ్మికుంట పట్టణంలో బీజేపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. పెద్ద ఎత్తున యువత ఈరోజు జమ్మికుంట పట్టణంలో బిజెపి సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలాదేవి మాట్లాడుతూ దేశంలో ఉన్న అత్యధిక రాజకీయ పార్టీలు కొంత మంది వ్యక్తుల మీద ఆధారపడి ముందుకు వెళ్తాయని, కానీ బీజేపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని, ఇది ఒక వ్యక్తి మీద ఆధారపడి నడిచే పార్టీ కాదని, సమిష్టి నిర్ణయం ప్రకారం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత నమోదు చేసుకోవాలని సూచించారు. . కేంద్రంలోని బీజేపీ (నరేంద్ర మోడీ) ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం జరిగిందని తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా మోడీ గారి పరిపాలన వున్నదని నిర్మలాదేవి కితాబిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని, వారు ఎన్నికల సమయంలో చెప్పిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అండగా బిజెపి పార్టి వున్నదని, తెలంగాణ ప్రజలు కూడా బిజెపి తెలంగాణలో అధికారం రావాలని కోరుకుంటున్నారని, దానికి నిదర్శనమే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓట్లు, సీట్లు అని అన్నారు. ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ఉన్నారని, ఆయన ఈ ప్రాంత అభివృద్ధి తో పాటు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటారని నిర్మల దేవి భరోసా ఇచ్చారు. బీజేపీ కార్యకర్తలు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం చేయాలని సూచించారు. తటస్థంగా ఉన్న వ్యక్తులను, ముఖ్యంగా యువతను, మహిళలను,రైతులను, కార్మికులను పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మల దేవి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, కైలాస కోటి గణేష్, కొలకని రాజు, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, మోడెం రాజు, బల్సుకురి రాజేష్, గిరవేణి విజేందర్, గండికోట సమ్మయ్య, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, ఉడుగుల రవికుమార్, రెవెలి శీను, ముకుందం సుధాకర్, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవికుమార్, మాదాడి సమ్మిరెడ్డి, మంతిని అశోక్ తాళ్లపల్లి తిరుపతి, గట్టు రాకేష్, పోలు వెంకటేష్, పోలు అన్నమయ్య, ఆకుల పోశయ్య, దార కృష్ణ చందా మహేందర్, కేశ స్వరూప, మైస భాగ్య, ఇజిగిరి రవీందర్, నెల్లి రాజు, %ూ% రామస్వామి, మైస లక్ష్మి, కోడూరి శ్రీకాంత్, మేడిపల్లి మహేష్ మిల్ పూరి రాజు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా వోమ సంతోష్



తొర్రూర్ సెప్టెంబర్ 11 వాయిస్ టూడే: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గా ఓమ సంతోష్‌ని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు గుడిబోయిన గోపికృష్ణ తెలియ జేశారు. ఈ సందర్భం గా ఓమ సంతోష్ మాట్లాడుతూ.,తన యొక్క నియమకాని కి తోడ్పడిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల కు కృతజ్ఞతలు తెలియ జేశారు. అదే విధం గా సంఘం యొక్క బలోపేతానికి వారి వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భం గా తెలియ జేశారు..

## జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




తొర్రూర్ సెప్టెంబర్ 11 వాయిస్ టూడే: జన వికాస సంస్థ ఆధ్వర్యంలో తొర్రూర్ మండలం లోని పోలేపల్లి గ్రామం లో మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తొర్రూర్ సౌజన్యం తో ఏర్పాటు చేయడం జరిగింది.ప్రత్యేక అతిథి గా వచ్చినటు వంటి యశస్వినిరెడ్డి మాట్లాడుతూ., కార్యక్రమాలు చాల బాగున్నాయని అనాధ పిల్లలు అనాధ వృద్ధులు మొక్కల పెంపకం,పెరటి తోట పెంపకాలు,లీడర్ ల నాయకత్వ లక్షణాలు పలు రకాల కార్యక్రమాలు బాగున్నాయని సంస్థ అధి నేత ఐనటు వంటి బాలథెరిస్సా జింగ్రాస్ ని కొని యాడారు.సీజనల్ వ్యాధుల నుండి రక్షించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి కి ఉన్నదని ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరి శుభ్రత,పరిసరాల పరి శుభ్రత పాటించాలని వ్యాధులు ప్రబల కుండ జాగ్రత్త లు తీసు కోవాలని అన్నారు.మెడికేర్ హాస్పిటల్ బృందాన్ని ప్రశంసించడం జరిగింది.వైద్య శిబిరం లో 170 మంది కి బిపి,షుగర్ కంటి పరీక్ష లు చేసి మందులు ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో మెడికేర్ హాస్పిటల్ డా.కోట నరేష్ మేనేజ్ మెంట్ రాజేష్,కిరణ్ సందీప్,అఖిల అజయ్ ఆప్టికల్స్ కంటి పరీక్ష లు నిర్వహించారు.గ్రామ సెక్రెటరీ జగదీశ్వర్,పులి రాజుకుమార్ సంధ్య,గండి అండమ్మ,పులి శోభ-రాజు సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య మేనేజ్ మెంట్ కొ-ఆర్డినేటర్ గుగ్గిళ్ళ స్వర్ణలత-గుగ్గిళ్ళ స్వరూపరాణి విలేజ్ లీడర్స్ తో పాటు గ్రామస్తులు,తదితరులు,పాల్గొన్నారు

## గ్రామీణాభివృద్ధిలో మహిళ స్వయం సంఘాల పాత్ర చాల ముఖ్యం

### ఐకెపి అమ్మాపురము క్లస్టర్ కొ-ఆర్డినేటర్-(సిసి) ఉమారాణి

తొర్రూర్ సెప్టెంబర్ 11 వాయిస్ టూడే: పేదరిక నిర్మూలన సంస్థ (సెల్ఫ్) గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా గడిచిన ముప్పై హేండ్లు గా మహిళ లు అన్ని రంగాల లో అభివృద్ధి చెందాలని ప్రధానం గా పొదుపు సంఘాలు కేంద్రం గా ఉద్యమం ప్రారంభించిన ప్రతి గ్రామము లో ప్రతి ఇంట్లో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి మహిళ లు ఉన్నత స్థాయి కి ఎదటానికి ఎంతో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.వ్యవసాయ అభివృద్ధి,కుటుంబ సంక్షేమం,స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు,తదితర అంశాల పై గ్రామైఖ్య సంఘంలు ఫోకస్ చేస్తున్నాయి.గ్రామ స్థాయి లో ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు మహిళ ల భాగస్వామ్యం పెరుగు తుంది.అన్ని రంగాల లో క్రియా శీలకం గా పని చేసే అవకాశం స్త్రీల కు రా బోతుంది,ఐక్యమత్యం తో ముందుకు పోవాలని ఈ సందర్భం గా కోరారు. కార్యక్రమము లో విఓఎ బొమ్మగాని రాధిక సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శి,కోశాధికారి ఆయా పొదుపు సంఘాల-నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.





## బీసీలకు అండగా ఉంటూ.. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

### బీసీ కమిషన్ మెంబర్ రాపోలు జయప్రకాష్

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- నూతనంగా నియమితులైన బిసి కమిషన్ మెంబర్ రాపోలు జయప్రకాష్ బుధవారం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనానికి వెళుతూ మార్గమధ్యంలో భువనగిరి పట్టణ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వివిధ సంఘాల నాయకులు రాపోలు జయప్రకాష్ బీసీ కమిషన్ మెంబర్ గా నియమితులై పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రాపోలు జయప్రకాష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలకు బీసీ కమిషన్ వారధిగా పనిచేస్తుందని,బీసీల యొక్క సమస్యలు బీసీలపై అన్యాయాలు ఎక్కడ జరిగితే అక్కడ వెంటనే వాలిపోతామని ఫిర్యాదు చేసిన వెంటనే నిమిషం ఆలస్యం చేయకుండా స్పందిస్తామన్నారు. ముఖ్యంగా అగ్ని పరీక్ష లాంటి బీసీ కుల గణన ప్రతిష్టాపకంగా తీసుకొని పూర్తి చేస్తామని హైకోర్టు తీర్పును గౌరవిస్తూ సుప్రీంకోర్టు సూచనలను పాటిస్తూ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పనిచేస్తూ ఆదర్శప్రాయంగా నిలుస్తామని బీసీలకు త్వరలోనే మంచి రోజులు రానున్నాయని రాబోవు అన్ని ఎన్నికలలో బీసీలకు న్యాయం చేసే విధంగా రిజర్వేషన్ల ప్రక్రియ లో ప్రభుత్వానికి సూచనలు చేస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్ బట్టు రామచంద్రయ్య, కృష్ణారెడ్డి, కసుబు శ్రీనివాసరావు, మచ్చా నరసింహ గౌడ్,పిట్టల బాలరాజ్, దర్గాయి హరి ప్రసాద్,పడిగెల ప్రదీప్, కొల్లూరి రాజు, పద్మశాలి సంఘం నాయకులు కైరకొండ వెంకటేష్,చిన్నం కృష్ణ రజక సంఘం నాయకులు చల్లగురుగుల రఘుబాబు సిరికొండ శివకుమార్ మైనార్టీ నాయకులు లయిక్ అహ్మద్ వాజిత్ శిగ నరేష్ కుమార్ గౌడ్ రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఎలుగుల రాజయ్య రమేష్ వంజరి సంఘం నాయకులు బెండ లాల్ రాజ్ కాలియా స్వాతి యాదవ సంఘం నాయకులు నుచ్చు నాగయ్య డాకురి ప్రకాష్ గ్యాస్ చిన్న నాకోటి రాము సాల్వేరు ఉపేందర్ వడిచర్ల శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ ప్రభు



జమ్మికుంట సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): గత 18 సంవత్సరాలుగా రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటు న్నటువంటి నివేషణ స్థలాలు ఇప్పించడం కోసం సుదీర్ఘ పోరాటంలో చేసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో ఉన్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు ఇస్తామని ప్రకటన చేసి ఒప్పించిన ఐజేయు నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమర్థవంతమైన ఐజేయు సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి కి ప్రెస్ అకాడమీ చైర్మన్ ప్రకటించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు, ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులందరూ నిజాన్ని నిర్భయంగా వార్తలను రాస్తూ ఎలాంటి జీతభత్యాలు లేక ఎంతో కష్టాలను ఓర్చుకొని పేదరికంలో ప్రతి వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు, హెల్త్ కార్డ్స్ విధినిర్వహణలో రకరకాలుగా మరణించిన జర్నలిస్టులందరికీ సహాయ నిధి కింద ఆర్థిక సహాయాన్ని అందేటట్లు చేసిన సమర్థవంతమైన నాయకుడు అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అని అభివర్ణించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్రంలో జర్నలిస్టులందరినీ ఏకం చేసి రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలే కాకుండా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద అనేక ధర్నాలు రాస్తారోకో చేసి కేంద్రం మెడల్ వంచి తెలంగాణ ప్రకటించే వరకు సుదీర్ఘ పోరాటం చేసిన ఘనత శ్రీనివాస్ రెడ్డి ది అని కొనియాడారు ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి హయాంలో జర్నలిస్టుల సమస్యలన్నీ తీరుతాయని తెలిపారు.



## సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు భూసేకరణ.. స్థలం పరిశీలనలో పాల్గొన్న సర్వేయర్ కనకరావు మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామ పంచాయితీ పరిధిలోని సర్వే నెంబర్ 129 లో ఒక ఎకరం 17 గుంటల ప్రభుత్వ భూమిలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సబ్ స్టేషన్ నిర్మాణానికి భుసేకరణ చేయమని అధికారులను ఆదేశించడం జరిగింది. బుధవారం రోజు భువనగిరి ఎమ్మార్వో అంజిరెడ్డి ఆదేశాల మేరకు సర్వేయర్ కనకారావు మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి లతో కలిసి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి జగత్, ఎర్ర మహేష్,ఇస్తారి,అడుగుల ఆనంద్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషివల్లే యాదాద్రి మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-యాదాద్రి మెడికల్ కాలేజి ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజ్ ఏర్పాటు కావడం శుభసందర్భం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక కృషి వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి మెడికల్ కాలేజ్ ఏర్పాటు కాబోతుంది.యాదాద్రి మెడికల్ కాలేజి లో ఈ అకాడమిక్ సంవత్సరంలో 50మంది విద్యార్థులతో ప్రారంభం కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ కి ప్రత్యేక ఆదేశాలు జారీచేసింది.కాగా కొన్ని రోజుల క్రితమే యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండాగే తో కలసి పరిశీలించడం జరిగింది.



## సికిందర్ నగర్ గ్రామ ప్రజలకు అండగా ఉంటా..ఉద్యోగరీత్యా తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో గ్రామస్తులంతా భూ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కలసి తమ సమస్యను తెలిపారు.దీంతో బుధవారం రోజు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సికిందర్ నగర్ గ్రామంలో అధికారులు,గ్రామస్తుల మధ్య క్షేత్రస్థాయిలో భూ సమస్యకు సంబంధించిన అంశం పై విచారణ చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ సికిందర్ నగర్ ప్రజలకు అన్యాయం జరగకుండా చూస్తానని..భూ సమస్య లో ఏ ఒక్కరు తప్పు చేసిన ఉపేక్షించేది లేదని,పలువురు అధికారులను నిలదీశారు.దీని వెనుక ఈ అధికారి ఉన్న,ఏ రాజకీయ నాయకుడు ఉన్న,ఈ సమస్యకు కారకులెవరన్న వారందరూ చట్టరీత్యా శిక్షించబడతారన్నారు.అధికారులు గ్రామస్తులకు సంబంధించిన భూములపై ఆచితూచి వ్యవహరించాలని సూచించారు,త్వరలో రాబోతున్న భూమాతతో కాస్తూ కబ్జాకాలంతో రైతుల సమస్యలు పరిష్కారం దొరుకుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.




## దొంగతనాలకు పాటుపడుతున్న వ్యక్తి అరెస్ట్

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 11: రాత్రి సమయం లో దొంగ తనాలకు పాల్పడుతున్న వ్యక్తి కీ మట్టే వాడ పోలీస్ లు బుధవారం నాడు అరెస్ట్ చేయడం జరిగింది. మట్టే వాడ ఇన్స్పెక్టర్ తుమ్మ గోపి తెలిపిన వివరాలు ప్రకారం జూలై నెల 27 తారీకు రాత్రి హంటర్ రోడ్ ఏడుమోరీల ప్రాంతం లోని జగదాంబ, దుర్గ, కనకదుర్గ ఐరన్ షాప్ లలో శాటర్ తాళాలు పగలగొట్టి గల్లా లో ఉన్న 35,వేల రూపాయలు దొంగిలించిన సంఘటన పై షాప్ యజమాని సల్ల శ్రీనివాస్ దొంగతనం పై స్థానిక మట్టే వాడ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. పిర్యాదు మేర కేసు దర్యాప్తు చేసి సి సి కెమెరా ల ఆధారంగా ప్రధాన నిందితుడైన బసవరాజ్, రాంబాబు, మరొక ఇద్దరితో కలిసి దొంగతనం చేసినట్లు గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగింది.

# అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పిస్తానంటూ మోసాలు

**మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న**

**నింధితురాలు మరో వ్యక్తి అరెస్ట్**

**డబుల్ బెడ్ రూమ్స్, ఫ్లాట్స్ఇప్పిస్తామంటూ మోసం**

**వివారలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**



వేములవాడ, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): చింతలటాన గ్రామము చెందిన చొక్కారపు వనజ అనే మహిళ గత కొన్ని సంవత్సరాల నుండి తాను ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నానని వేములవాడ చుట్టూ ప్రక్క గ్రామాలకు చెందిన యువకులను మోసపూరితమైన మాటలు చెప్పి ప్రింట్ & ఎలెక్ట్రానిక్ మీడియా నందు రిపోర్టర్లుగా పెట్టిస్తానని, జిల్లాలో తనకు చాలామంది పెద్ద పెద్ద ప్రభుత్వ అధికారులు పరిచయం ఉన్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో తాను ఏది చెబితే అదే ప్రభుత్వ అధికారులు చేస్తారని నమ్మించి అక్రిడేషన్ కార్డ్లు ఇప్పించి ఇట్టి కార్డ్ ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల ప్లాట్లు మరియు ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ్ భూములు ఇప్పిస్తానని చెప్పి 2019 సంవత్సరంలో మల్యాల గ్రామానికి చెందిన రొండి చంద్రయ్య గారి వద్ద నుండి దాదాపు 16,00,000 రూపాయలు తీసుకొని మోసం చేసినది.

అదేవిధంగా చందుర్తి మండలం లోని రామన్నపేట గ్రామమునకు చెందిన పేద రైతు ఆరుట్ల ఆది మల్లయ్యకు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని తంగళ్ళపల్లి మండలంలోని సారంపెల్లి గ్రామ శివారులో ఇప్పిస్తానని చెప్పి నమ్మించి దాదాపు 10,00,000 రూపాయలు తీసుకొని చొక్కాల వనిజ మోసం చేసింది. మోసపోయిన బాధితుల పిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితురాలని మరియు నిందితురాలికి సహకరించిన మాల్యాల గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాసును అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని వేములవాడ ఏఎస్పీ తెలిపారు. చొక్కాల వనజ చేతిలో మోసపోయిన భాదితులు ఎవరైనా ఉంటే సమీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని, బాధితులకు అండగా ఉండి పూర్తి సహకారం అందిస్తామని వేములవాడ ఏఎస్పీ తెలిపారు.



## అంగన్వాడీ కేంద్రాలలో పోషన్ అభియాన్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 11: బోయిన్పల్లి మండలంలోని కోరెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు చిత్రపటాలు ఆధారంగా కథను ఏ విధంగా చెప్తారో వివరించడం జరిగినది అంగన్వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారం మాత్రమే ఇచ్చే కేంద్రాలు కాదని ఇక్కడపూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు కూడా సిలబస్ ఆధారంగా చెప్పడం జరుగుతుందని తల్లులకు అవగాహన కల్పించడం జరిగినది.ఈ అవగాహన ద్వారా పిల్లలను స్వీయ నియంత్రణ భాషాభివృద్ధి జరుగుతుంది ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడికి పంపాలని తల్లులను ప్రోత్సహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల, అంగన్వాడి టీచర్లు సుజాత, రమ, గ్రామ కార్యదర్శి తల్లులు పాల్గొన్నారు.



## బోయిన్పల్లి మండలంలో అంగరంగ వైభవంగా గణేష్ నవరత్రోత్సవాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 11: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రం లోనీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజ కార్యక్రమంలో మహిళలు పాల్గొని వినాయకుడికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మంటప నిర్వహకులతో పాటు యూత్ సభ్యులు హాజరయ్యారు.

## కొండెక్కుతున్న తెల్ల బంగారం ధర

జమ్మికుంట సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): జమ్మికుంట పత్తి మార్కెట్ లో ఈ ఖరీఫ్ సీజన్ లోనే తెల్ల బంగారానికి గరిష్ట ధర పలికింది. గత వారం రోజులుగా నిలకడగా ఉన్న పత్తి ధరలు బుధవారం అమాంతం పెరిగి క్వింటాలుకు రూ.7800/- ప్రైవేటు వ్యాపారులు పత్తిని కొనుగోలు చేశారు. బుధవారం వివిధ ప్రాంతాల నుండి పత్తి రైతులు జమ్మికుంట మార్కెట్ కు 131 క్వింటాళ్ల విడిపత్తిని మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ. 7800, కనిష్ట ధర రూ. 7400, మిడిల్ ధర రూ. 7600 లతో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. కాగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి పత్తి ధరలు రూ. 7000 నుండి రూ.7600 వరకు పలకగా, నేడు( బుధవారం) అమాంతంగా రూ.400 పెరిగి రికార్డు స్థాయిలో ధరలు నమోదు అయ్యాయి. దీంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాగా అంతర్జాతీయ మార్కెట్లో పత్తి గింజలకు, పత్తి బేళ్లకు డిమాండ్ పెరిగిన కారణంగానే పత్తి ధరలు పెరిగినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.



## జిల్లా విద్యాధికారి ఆకస్మిక సందర్శన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 11 : బోయినపల్లి మండలం విలాసాగర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశమును సిరిసిల్ల జిల్లా విద్యాధికారి శ్రీ రమేష్ కుమార్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. మూడవ తరగతి ఆరవ తరగతి మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థులను నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు పూర్తిస్థాయిలో సన్నద్ధులు చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్, మండల నోడల్ ఆఫీసర్ శ్రవణకుమార్ , స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**మంటవాల వద్ద ప్రత్యేక పూజలు**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 11: వినాయక నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని తడగొండ గ్రామంలో స్టార్ యూత్ మరియు అంబేద్కర్ యువజన యూత్ వినాయకుని వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల రాజశేఖర్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి నిర్వాహకులకు అన్నదానం కోసం రైస్ బ్యాగులు అందజేశారు.ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని భక్తులు స్వామి వారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ సభ్యులు మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించబోతున్న రంగాపూర్ యువకుడు



హుజూరాబాద్, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ ఎస్సైగా బుధవారం హైదరాబాదులోని తెలంగాణ పోలీస్ ట్రైనింగ్ అకాడమీలో ట్రైనింగ్ పూర్తి చేశాడు. ట్రైనింగ్ పూర్తి కావడంతో లక్ష్మణ్ కి అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది. వినాయక చవితి బందోబస్తు తర్వాత పోస్టింగ్ ఇస్తారని ఆయన అన్నారు. గతంలో కరీంనగర్ సిరిసిల్లలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన లక్ష్మణ్ కష్టపడి చదివి ఎస్సై గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్నందున తల్లి అరుణ, బావ బూదారపు కుమారస్వామి తో పాటు ఆయన కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సైగా పదవి చేపట్టడంతో పట్టణంలోని పలువురు అభినందనలు తెలిపారు.

## ఆలయఫౌండేషన్ ఆద్వర్యం విద్యార్థులకి డ్రగ్స్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై అవగాహన సదస్సు




కరీంనగర్ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే)ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి.నరహరి అయ్యే ఐఏఎస్ సూచన మేరకు ఫౌండేషన్ సీఈఓ తిట్ల రమేష్ బాబు అధ్వర్యంలో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజ్ లో విద్యార్థులకి మాదక ద్రవ్యాల వలన వినియోగం వలన జరిగే నష్టాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారూ, ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిథులుగా డాక్టర్ బి.నటరాజ్ ఏసిపి వి.మాధవి ఆంటీ నార్కోటిక్స్ టీమ్ అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ వి.శ్రీనివాస్ హాజరై విద్యార్థులు డ్రగ్స్ కి దురంగా ఉంటూ కష్టపడి చదువుతూ ఉన్నత స్థానంలో ఉండాలి అని, డ్రగ్స్ వలన ఆరోగ్యం దెబ్బతినడమే కాకుంటే చట్ట ప్రకారం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, హర్షిత్ కౌర్, ఇంచార్జ్ నటరాజ్ మరియు ఫౌండేషన్ సభ్యులు మిట్టపల్లి రాజేందర్, కీర్తి నాగార్జున, కట్ల వెంకటేష్, మహేష్ పటేల్, శ్రవణ్ పటేల్, కొట్టే రమేష్, గండ్ల అజయ్, అజయ్ పటేల్ తదితరులు పాల్గున్నారు.

## పౌల్ట్రీ ఫామ్‌లో 100 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

వాయిస్ టుడే : ఇబ్రహీంపట్నం ప్రతినిధి సెప్టెంబర్: 11 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలో గ్రామానికి చెందిన వ్యక్తి పౌల్ట్రీ ఫామ్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 100 క్వింటళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్, ఐదుగురుపై కేసు నమోదు, నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఒకరు ఫరారు, రెండు ఆటోలు సీజ్ చేసినట్లు తెలిపారు.






## దేశం కోసం, ధర్మం కోసం పని చేసే ఏకైక పార్టీ బిజెపి

**సభ్యత్వ నమోదులో జిల్లాలోనే మండలాన్ని మొదటి స్థానంలో నిలపాలి..**

**గన్నేరువరం మండల బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవంలోజిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి వ్యాఖ్యలు**

కరీంనగర్ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే)భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం రోజున గన్నేరువరంలో మండల అధ్యక్షులు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశం కోసం, ధర్మం కోసం, సమాజ శ్రేయస్సు కొరకు పనిచేసే ఏకైక పార్టీ బిజెపి అని,ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలు బిజెపి లో మాత్రమే ఉంటారని పేర్కొన్నారు.సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని తమ తమ పోలింగ్ బూత్ పరిధిలో 200 లకు తగ్గకుండా సభ్యత్వాలు నమోదు చేయించి, జిల్లా లోనే గన్నేరువరంను మొదటి స్థానంలో నిలపాలన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపిందని, త్వరలోనే ప్రపంచంలో భారత దేశం విశ్వగురు స్థానంలో నిలుస్తుందన్నారు. దేశ రక్షణ, ధర్మ సంరక్షణ, దేశాభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు బిజెపి పార్టీలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని ప్రజలకు పిలిపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి పర్శరాములు గౌడ్, వీరగోణి వెంకటేష్, మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ బూట్ల జగన్మోహన్, కో కన్వీనర్ పుల్లెల రాము,మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, దళిత మోర్చా మండల అధ్యక్షులు బామండ్ల రాజు, బొమ్మ మహేష్, గోవర్ధన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి, పర్శరాం రెడ్డి రాజేందర్, సురేందర్ రెడ్డి, వి రాములు ,దేవరాజు, కంసాని సత్తయ్య ,గుంటి అంజి, పి .అనిల్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి, మద్దతు కోరిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే)కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (సైన్స్), ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మానకొండూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ మరియు మెదక్ పట్టాభద్రుల శాసనమండలి నియోజకవర్గ అభ్యర్థి డా? వి.నరేందర్ రెడ్డి సందర్శించి పలువురు అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి రాబోయే శాసనమండలి ఎన్నికలలో వారి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఘన విజయం సాధించే దిశగా చేయుతనందిచాలని కోరారు. విద్యావ్యవస్థ పట్ల పూర్తి అవగాహన కలిగిన వాడిగా మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర అధ్యక్షునిగా అనుభవం కలిగి మరియు ఎన్నో సేవలను అందించి నేడు పట్టాభద్రుల శాసనమండలి నియోజకవర్గానికి పోటీ చేయడం జరుగుతున్నదని తెలుపుతూ మీరందరు నా యొక్క అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గోన్నారు.

## ఈనెల 14న కరీంనగర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం

కరీంనగర్ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే)ఈనెల 14వ తేదీ శనివారం రోజు ఉదయం 11 గంటలకు స్థానిక రెవెన్యూ గార్డెన్ లోకరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ప్రకటించారు. ఈ సమావేశానికి బ్యాంకు గౌరవ సభ్యులందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పత్రిక ముఖంగా గౌరవ సభ్యులందరినీ కోరినారు. గతంలో ఉన్న పాలకవర్గ సభ్యులు సర్వసభ్య సమావేశాన్ని తూతు మంత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారని, ఇప్పుడు ఆ విధానానికి స్వస్తి పలికి సభ్యులందరికీ బ్యాంక్ యొక్క సాధక బాధకాలు తెలియపరచి అందరి సమక్షంలో నిర్ణయాలు తీసుకొని బ్యాంకును అభివృద్ధి పదంలో తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్క సభ్యునికి ఈ సమావేశ వివరాలు తెలియాలని నేడు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశం ద్వారా తెలిపినారు. ఇట్టి సర్వసభ్య సమావేశానికి గౌరవ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరడంతో పాటు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంకుకు కరీంనగర్ మెయిన్ బ్రాంచ్ తో పాటు జగిత్యాల్లో బ్రాంచ్ ఉంది. ఇప్పుడు



మధురానగర్ ( గంగాధర ఎక్స్ రోడ్) బ్రాంచ్ ను కూడా ఏర్పాటు చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని త్వరలో గౌరవ. మంత్రి పొన్నం ప్రభాకర్ సమయానుసారం వారి చేతుల మీదుగా ప్రారంభం నూతన శాఖలను ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తున్నాం అని అన్నారు. ఈ సమావేశంలో అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస రెడ్డితోపాటు మడుపు మోహన్, మూక భాస్కర్, విద్యాసాగర్ లక్ష్మణ్ రాజు , సందీప్, రవీందర్ రెడ్డి బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం





**- పోలీస్ అధికారుల, సిబ్బంది సంక్షేమనికి అధిక ప్రాధాన్యత**

**- సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనియం**

**- ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**

వేములవాడ, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పునరుద్ధరించిన పోలీస్ గెస్ట్ హౌస్,మహాలక్ష్మి విధి నుండి కేజీవిబి వరకు ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు లను జిల్లా ఎస్పీతో కలసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తోట రాజును అభినందించిన జిల్లా ఎస్పీ,ప్రభుత్వ విప్ ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వార జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూనే, యువత ను సన్మార్గంలో నడిపించుటకు ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు చేపడుతు ముందుకు సాగడం అభినందనియం అని,గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఉన్నా పోలీసింగ్ లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రస్తుతం పోలీసు శాఖలో అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానం అందిపుచ్చుకొని నేరాల నియంత్రణలో ముందుకు సాగుతున్నారన్నారు.

వేములవాడ పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని,ఒక్క సీసీ కెమెరా 100 మందికి పోలీస్ లతో సమానమని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం అన్నారు. దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయనికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల రద్దీ నేపథ్యంలో వారి భద్రత దృష్టిలో ఉంచుకొని వేములవాడ పట్టణంలో మోడ్రన్ పోలీస్ స్టేషన్ మరియు అదనపు సిబ్బంది కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకవేళ్లడం జరిగిందని,అదేవిధంగా వేములవాడ పట్టణ పరిధిలో పెరిన ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి తీసుకరవడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలకు సత్వర సేవలు అందించడానికి జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం త్వరలో నే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చుడానికి నిక్కచ్చిగా ఉందని ఇప్పటికే జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని, గంజాయి కి అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించేందుకు జిల్లా కేద్రంలో డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని,గ్రామాల్లో ఉన్న యువత తో మమేకం అవుతూ చెడు మార్గాలవైపు వెళ్లకుండా ఆవాహన కల్పించాలన్నారు. గతంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని,అంతే కాక ప్రతి నెల మండల స్థాయిలో జాబ్ మేళలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణలో 24/7 విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరం అని దానికి అనుగుణంగా వేములవాడ పట్టణ పరిధిలో సిబ్బంది కోసం విశ్రాంతి గదులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందికి ఆరోగ్యం, సంక్షేమాం విషయంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించ ‍గలరన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐ లు మారుతి, రమేష్, అంజయ్య, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యం

**విద్యార్థులు సెల్ఫోన్, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి**

**మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తాం**

**- షి టీమ్ అధికారి శ్రీలత, పట్టణ సిఐ వరగంటి రవి**

జమ్మికుంట సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యమని మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి అండగా షి టీమ్ అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షీ టీం అధికారి శ్రీలత పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, కాకతీయ మహిళ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మహిళల పట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించకూడదని అలా చేస్తే వారికి చట్టంలో కఠినమైన శిక్షలు ఉంటాయని వారు తెలిపారు. మహిళలకు అండగా షి టీం ఎప్పుడూ పనిచేస్తూ ఉంటుందని ఏ సమస్య వచ్చిన స్థానిక పోలీసులకు గాని షీ టీం అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. విద్యార్థి దశ నుండే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇప్పటినుండే కష్టపడి చదువుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అంతేకాకుండా సెల్ఫోన్ కు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. సెల్ఫోన్ వాడకం ద్వారా మంచి ఎంత ఉందో అంతకంటే ఎక్కువగా చెడు ఉంటుందని కాబట్టి సెల్ఫోన్ అవసరాన్ని బట్టి మాత్రమే వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మీకు ఎప్పుడు ఎలాంటి సమస్యలు ఉన్నా మీ తల్లిదండ్రులకు కానీ మీ గురువులకు లేదా స్థానిక పోలీసులకు షీ టీం సభ్యులకు తెలపాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు.



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:ఎస్ ఎల్ ఎన్ ఎస్ బాయ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి యాదగిరిగుట్టలో 5వ వార్డు లో విఘ్నేశ్వర స్వామి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.



## యాదగిరిగుట్టలో వినాయక మండపాల్లో విశేష పూజలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట పట్టణ పరిధి 5వ వార్డు లో ఏర్పాటు చేసిన గణనాథుడు విశేష పూజలు అందుకుంటున్నారు. స్థానిక యూత్ నాయకులు గణనాథుని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. కమిటీ సభ్యులు సాయికుమార్, శివప్రసాద్,వినయ్ కుమార్,మనోజ్ కుమార్,శివ,మనోజ్,రమేష్,శేఖర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యూ టీ ఎస్ కృషి

**పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు**
**గోవర్ధన్ యాదవ్ ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి**



చేవెళ్ల..11సెప్టెంబర్(వాయిస్ టుడే)ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సంఘం పి ఆర్ టి యు టి ఎస్ సంఘమని జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ తెలిపారు. పి ఆర్ టి యు టి ఎస్ చేవెళ్ల మండలం సర్వసభ్య సమావేశం సత్తయ్య అధ్యక్షతన మల్కాపూర్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సంఘానికి ఉపాధ్యాయులు అండగా ఉండాలని ఉపాధ్యాయుల సమస్యల గురించి నిరంతరంగా పోరాటం చేసే సంఘం పి ఆర్ టి యు టి ఎస్ అని త్వరలోనే సర్వీస్ రూల్స్ ను తీసుకొస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పిఆర్టియుటిఎస్ చేవెళ్ల మండల శాఖ అధ్యక్షులుగా దయానందం ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్ అసోసియేట్ అధ్యక్షులుగా జాన్సన్ మహిళా ఉపాధ్యక్షురాలుగా సంగీత కార్యదర్శిగా శివకుమార్ మహిళా కార్యదర్శిగా అనిత గారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.



## బీసీ సంఘాల కొరకు పాటు పోరాడిన జ్యోతిరావు పూలే

చేవెళ్ల..11(వాయిస్ టుడే) శంకర్ పల్లి పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన కురుమ సంఘం యువ నాయకులు బీర్ల సురేష్ యాదవ్ ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పండిత్ రావు మాట్లాడుతూ బీసీ సంఘాల కొరకు పాటు పోరాడిన జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 11 ను పురస్కరించుకొని ప్రతి నెల 11 తారీఖు రోజు ఒక్కొక్క కుల సంఘ నాయకులతో పూలమాల వేస్తూ ఈరోజు కురుమ సంఘం నాయకులు బీర్ల సురేష్ యాదవ్ పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఫిజికల్ డైరెక్టర్లకు ఘన సన్మానం

వాయిస్ టుడే, కాజీపేట: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కల్పించిన పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లుగా పదోన్నతి పొందిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులను హనుమకొండ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ తాబేటి రాజేంద్రం, జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి మాట్లాడుతూ పీఈటీలుగా ఉపాధ్యాయ ప్రస్థానాన్ని ప్రారంభించి ఫిజికల్ డైరెక్టర్ గా పదోన్నతులు పొందిన వారందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. క్రీడాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షనీయమన్నారు. క్రీడా పాలసీ అమలుతో తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడాహబ్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ అసోసియేషన్ పూర్తిస్థాయి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. సాఫ్ట్ బాల్ క్రీడాభివృద్ధి కోసం మరింతగా కృషి చేయాలని పదోన్నతులు పొందిన ఫిజికల్ డైరెక్టర్లను కోరారు. అంతకుముందు పీడీలుగా పదోన్నతి పొందిన రాజేశ్వర్, సుమలత, సృజన, మధు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ బాధ్యులు టి.సతీష్, నాగరాజు, కోచ్ లు వినయ్ కుమార్, అర్జున్ , ప్రసన్న కిరణ్మయి, కుమార్, పలువురు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే కడియం

**అర్హులైన రైతులందరికి రుణమాఫీ జరిగి తీరుతుంది**

**ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు నమ్మి ఆందోళన చెందొద్దు**

**చిల్పూర్ మండల పరిధిలో కొత్త బ్రాంచ్ ఏర్పాటుకు కృషి చేస్తా**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: అర్హత కలిగిన రైతులందరికి ఖచ్చితంగా రుణమాఫీ జరిగి తీరుతుందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు హామీ ఇచ్చారు. బుధవారం చిల్పూర్ మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ లోని రైతులకు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని కలిశారు. బ్యాంక్ అధికారుల తప్పిదాల వల్ల చాలా మంది అర్హత కలిగిన రైతులకు సైతం రుణమాఫీ కాలేదని రైతులు వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే కడియం త్వరలోనే మీ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ చిల్పూర్ మండలం మల్కాపూర్ ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ లోని రైతులకు రుణమాఫీ జరగకపోవడానికి బ్యాంక్ అధికారుల తప్పిదాలే కారణమని అన్నారు. ఇండియన్ బ్యాంక్ ఖాతా దారుల అవసరలకు తగ్గట్లుగా ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని వెల్లడించారు. ఖచ్చితంగా అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. రుణమాఫీ కానీ రైతులు వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే 18వేల కోట్లు రుణమాఫీ చేసామని, ఇంకా 12వేల కోట్ల రుణమాఫీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారని అన్నారు. కనుక రైతులు ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మవద్దని సూచించారు. అలాగే 2లక్షల పైన ఉన్న రైతులకు కూడా 2లక్షల వరకు రుణమాఫీ జరిగే విధంగా మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు వివరించారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేపించే బాధ్యత తనదని కడియం హామీ ఇచ్చారు. త్వరలోనే చిల్పూర్ మండల పరిధిలో స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా నుండి కొత్త బ్రాంచ్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తాని భరోసా ఇచ్చారు. అయితే దానికి కొంత సమయం పడుతుందని... దానికి మీరందరి సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సాంప్రదాయాల పరిరక్షణలో యువత ప్రధాన పాత్ర

### బి ఆర్ ఎస్ నేతలు రావుల పల్లి, మానే

భద్రాచలం, సెప్టెంబర్ 11 (వాయిస్ టు డే ) సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ లో యువత ప్రధాన పాత్ర పోషించాలని బిఆర్ఎస్ నియోజవర్గ నాయకులు రావులపల్లి రామ్ ప్రసాద్, మానే రామకృష్ణ, ఆకోజు సునీల్ కోరారు. భద్రాచలం లో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను వారు బుధవారం సందర్శించారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో బాల యూత్, పవర్ బాయ్ సుభాష్ నగర్ యూత్, జగదీష్ కాలనీ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను సందర్శించారు. మండపాల్లో కొలువై ఉన్న విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, గోసుల శ్రీనివాస్, బాబీ, మారెడ్డి గణేష్ పాల్గొన్నారు.



## వర్షానికి దెబ్బతిన్న రోడ్డు మరమ్మత్తును చేపట్టాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్

షాద్ నగర్ /వాయిస్ టుడే /సెప్టెంబర్ 11 కేశంపేట్ మండలం : మండల పరిధిలోని వర్షం తాకిడికి పాడైన రోడ్డు మరుమత్తులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిఐటియు ఆధ్వర్యంలో కేశంపేట మండల తాసిల్దార్ కు విన్నవించినట్టు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్ సిఐటియు మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్నటి వరకు కురిసిన వర్షాలకు కూలిన ఇండ్ల బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో అనేక గ్రామాలలో ఇండ్లు కూలిపోయాయని కాబట్టి ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అట్టి కుటుంబాల అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున వాటి నివారణకు తాత్కాలిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు మరియు వర్షాల తాకిడికి దెబ్బ తిన్నా రహదారులకు మరమ్మతులు చేపట్టాలని గండ్లు పడిన కట్టలు తెగిన చెరువులతోపాటు తో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తదితరులుఎస్ మచందర్. జే మహేష్. పి మహేష్. ఆంజనేయులు గౌడ్ మహేష్ పాల్గొన్నారు.



## క్లాసిక్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని ఆరో వార్డులో క్లాసిక్ యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి.మండపం ఆవరణలో అన్నదాన వితరణ కార్యక్రమంలో ఏర్పాటుచేశారు. భారీగా భక్తులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మెట్టు మహేష్, ఉత్తేజ్ గౌడ్, ప్రవీణ్, సందీప్ సురేష్ ,సాయి కిషోర్ ,చరణ్ భాను, చంద్రవంశీ, వినయ్ సాయి, స్వీజన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో 6వ వార్డులో శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు జరుగాయి.బుధవారం పోలీస్ స్టేషన్ ఎదురుగా వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుధగాని వెంకటేష్ గౌడ్, దొమ్మట రమేష్, కొన్నె సంజీవ, మొగిలిపాక కనకరాజు, సుధగాని శ్రీకాంత్, సగ్గు విజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ విద్యార్థులకు శాశ్వత వసతి సౌకర్యం : ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

భద్రాచలం, సెప్టెంబర్ 11 ( వాయిస్ టు డే )గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పీఎంహెచ్ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు మరియు నర్సింగ్ కళాశాలలో శిక్షణ తీసుకుంటున్న నర్సింగ్ విద్యార్థినిలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాశ్వతంగా వసతి సౌకర్యాలు కల్పిస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం భద్రాచలం లోని పీఎంహెచ్ హాస్టల్ ను ఆయన సందర్శించి హాస్టల్లోని పరిసరాలు డార్మెటరీ డైనింగ్ హాల్ పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వార్డెన్ పై ఉందని పిల్లలు సెల్ ఫోన్లు గాని ఇతర మాదకదవ్యాలు గానీ వాడకుండా చూడాలని, త్వరలో పిఎం హెచ్ హాస్టల్ శాశ్వత భవనం నిర్మాణం చేపడతామని అందుకు అనువైన స్థలం గుర్తించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఏ ప్రాంగణంలోని నర్సింగ్ కాలేజీనీ సందర్శించి కాలేజీలోని



పరిసరాలు డార్మెటరీ వంటశాల టాయిలెట్లు బాత్రూంలు తనిఖీ చేశారు. 40 మంది శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినిలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. విద్యార్థినిలను ఏరియా ఆసుపత్రికి తీసుకొని వెళ్లి తీసుకురావడానికి ఇబ్బంది కలుగుతుందని డాక్టర్లు పిఓ దృష్టికి తీసుకొని రాగా మరమ్మత్తు లో ఉన్న అంబులెన్స్ వెంటనే మరమ్మతులు చేయిస్తామని అన్నారు. అలాగే కాలేజీలో కరెంట్ సమస్య, లీకేజీలు ఏమైనా ఉంటే రిపేర్ చేయిస్తామని, సెప్టిక్ ట్యాంక్ పెయింటింగు, కరెంటు , ఆర్వో ప్లాంట్ ,వాష్ రూమ్ డోర్స్, మెయిన్ గేట్, ఫ్యాన్లు, ట్యూబ్ లైట్ లకి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి తనకు సమర్పించాలని, పనులు త్వరిత గతిన ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే వంట షెడ్డు కూడా తాత్కాలికంగా బయట ఏర్పాటు చేసుకొని వంట చేయాలని సిబ్బందికి సూచించారు. కాలేజీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, నీరు నిలువ లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డి ఈ హరీష్, టి ఏ శ్రీనివాస్, డాక్టర్ చైతన్య, వార్డెన్లు సుశీల, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## పుష్కరాల రేవులో రూడా ఆధ్వర్యంలో 30 లాకర్స్ ఏర్పాటు

**సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి..**

**భక్తుల సౌకర్యార్థం లాకర్లు ఏర్పాట్లు..**

**గోదావరి వరద ఉధృతి దృష్ట్యా**

**వినాయక నిమజ్జనం మరో రెండు రోజులపాటు ఆగాలి..**

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) పుష్కరాల రేవులో భక్తుల సౌకర్యార్థం లాకర్లు ఏర్పాటు చేసినట్లు సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు తెలిపారు. రేవుకు భక్తులు స్నానాలు, వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం వస్తుంటారని వారి వస్తువుల భద్రత సౌకర్యార్థం లాకర్స్ ఏర్పాటు చేసి నేటి నుంచి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. బుధవారం స్థానిక పుష్కరాల రేవులో రుడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 30 లాకర్స్ ను శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పుష్కరాల రేవులో భక్తుల స్నానాలు, వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం విచ్చేయడం జరుగుతుందని, వారి సామాన్లు భద్రపరుచుకునేందుకు ఇప్పటివరకు ఎటువంటి సౌకర్యం లేదని సామాన్లు భద్రపరుచుకునే విధంగా లాకర్స్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు.గోదావరి వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరికను ధవలేశ్వరం బ్యారేజీ వద్ద జారీ చేసినట్లు చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.గోదావరి వరద ఉధృతిని గమనించి వినాయక నిమజ్జనానికి కార్యక్రమాన్ని మరో రెండు రోజులపాటు పొడిగించి నిమజ్జనం చేయాలని నగరంలో వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలకు శాసనసభ్యులు వాసు సూచించారు. పుష్కర్ ఘాట్ లో మహిళల కోసం కేటాయించిన స్నానాల గది చాలా అధ్వానంగా ఉందని దానిని పూర్తిస్థాయిలో ఆధునికరించి అందుబాటులోకి తీసుకురావాలని నగరపాలక సంస్థ అధికారు లను ఆదేశించారు. నగరంలో గోదావరి తీరం వెంబడి ఘాట్స్ లో ఉన్న చెత్తను తొలగించి మెరుగైన పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నగరపాలక సంస్థ, రుడా అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా చవితి మండపాల వద్ద పోలీసు బందోబస్తు

ఏలూరు, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు జిల్లా లోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు మరియు పోలవరం సబ్ డివిజన్ ప్రాంతాలలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో ఏర్పాటు చేసిన వినాయక చవితి మండపాలు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం వినాయక నిమజ్జన కార్యక్రమంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశించారు. దీంతో జిల్లాలు ఎటువంటి అపశృతి జరక్కుండా వినాయక నిమజ్జనం ర్యాలీలలో అశ్లీల నృత్యాలు లేకుండా డిజె సౌండ్ లను ఏర్పాటు చేయకుండగా బందోబస్తు పోలీసులు పర్యవేక్షించారు. వినాయక నిమజ్జనం సమయాలలో చిన్న పిల్లలను కాలవల వద్దకు రానివ్వకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం చేసే ప్రాంతాలలో భారీకేడ్ లను ఏర్పాటు చేసి గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచారు.

## స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట పరిధి స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి..కాలనీ వాసులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు లంబోదరునికి ఇష్టమైన పాయసం,పులిహోర నైవేద్యం చేసి ఆరగింపు హారతి ఇస్తారు.. వినాయక మండపాల వద్ద జై బోలో గణేష్ మరాజ్ కి జై అంటూ నామస్మరణ చేస్తూ పూజలు చేసిన భజనలు చేస్తున్నారు..భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోటల్ దీప్తి సూపర్వైజర్, శ్రీకృష్ణ ,మేనేజర్ చింటూ, నరేష్, సాయికుమార్ పాల్గొన్నారు.


## భద్రాద్రి దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలి : మంత్రి తుమ్మల



భద్రాచలం, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే): దక్షిణ భారతదేశంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలనీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. భద్రాచలంను పరిశుభ్రముగా ఉంచవలసిన బాధ్యత అందరి పై ఉందని అన్నారు. బుధవారం మంత్రి గోదావరి వరద పరిస్థితి నీ సమీక్షించారు. అనంతరం సబ్ కలెక్టరు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాముడు కొలువై ఉన్న దేవస్థానం భూములను సర్వే చేసి ప్రతిపాదనలు పూర్తిచేసి పది కాలాలపాటు ఉపయోగపడేలా మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. వచ్చే భక్తులకు దుర్గంధం వెదజల్లకుండా దేవస్థానం పరిసరాల్లో శుభ్రత పాటించాలని కోరారు. భద్రాచలం వీధులలో చెత్త ఎక్కడబడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ఈవో కు సూచించారు. పునరావాస కేంద్రాల్లో కూడా సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని అన్నారు. భద్రాచలం ను రాబోయే రోజులలో సర్వ సుందరంగా తీర్చిదిద్ది కీర్తి ప్రతిష్టలు వచ్చేలా చూడాలని అన్నారు. గోదావరి వరదలు రాకముందే మే జూన్ నెలలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా స్లూయిస్ పాయింట్ దగ్గర శాశ్వత నిర్మాణం చేపట్టి భద్రాచలం పట్టణములో నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రాచలం నుండి మొదలుకొని వాజేడు వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు సౌకర్యాలు కల్పించి ఇబ్బందులు లేకుండా రోడ్డు మార్గము ఏర్పాటు చేయాలని అన్నారు. భద్రాద్రి కి వచ్చే భక్తులకు గోదావరి వద్ద ఇబ్బందులు కలగకుండా స్లూఇజ్ పాయింట్ నుంచి ఏర్పాటు చేసిన పైపులు కింది నుంచి వేసి శాశ్వతంగా అమర్చాలని అన్నారు. సమావేశం లో ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జి తే ష్ వి పాటిల్, ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహూల్, ఎస్పీ రోహిత్ రాజు, ఆర్డీవో దామోదర్ పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో ముదిగొండ రహదారులకు విముక్తి

### కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్టీయుసీ మండల అధ్యక్షులు ఉసికల రమేష్



ముదిగొండ మండలం సెప్టెంబర్ 11 వాయిస్ టుడే : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవతో ముదిగొండ రహదారులకు విముక్తి లభించింది. ముదిగొండ మండల ఐఎన్టీయుసీ మండల అధ్యక్షులు ఉసికల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మండల రహదారుల పరిస్థితులపై, ప్రజలు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెంకటగిరి క్రాస్ రోడ్డు నుండి ముదిగొండకు, ముదిగొండ నుండి వల్లభి వరకు రహదారులు, ఇరువైపులా ఫుట్ పాత్, డ్రైనేజీలు కలుపుకొని 28 కోట్ల రూపాయలను కేటాయించారు. వెంటనే జీవో కూడా జారీ చేయడంతో మండల ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. దీంతో ఐఎన్టీయుసీ మండల అధ్యక్షులు ఉసికల రమేష్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భట్టి దృష్టికి తీసుకెళ్లిన ఉసికల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ కమిటికి మండల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉసికల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో భట్టి ఆధ్వర్యంలో ముదిగొండ మండలం రానున్న రోజుల్లో ప్రధాన కేంద్రంగా మారునుందని ఇందులో ఎటువంటి సందేహం లేదన్నారు. అభివృద్ధి భట్టితోనే సాధ్యమైతుందని మరొకసారి రుజువైందని తెలిపారు.

# సాయుధ పోరాట స్ఫూర్తితో నయా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాలి

**సెప్టెంబర్ 17 ప్రజాస్వామ్య హక్కులు సాధించుకున్న సుదినం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**నాయకులగూడెం రావి నారాయణ రెడ్డి స్తూపం వద్ద ఘనంగా 76వ తెలంగాణ విలీన దినోత్సవం**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : నైజాం నిరంకుశపాలన అంతంకోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. తెలంగాణ 76వ విలీనదినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ మండలం నాయకులగూడెంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి స్తూపం వద్ద వారోత్సవాలని ఆయన ప్రారంభించారు. తొలుత ఎర్ర జెండాను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాలులర్పించారు. అనంతరం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ నాటి మహత్తర పోరాటాన్ని బిజెపి హైజాక్ చేసేందుకు యత్నిస్తుందని, రాచరికానికి, నిర్బంధానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎంఐఎం సైతం ముస్లీంలను ఊచకోత కోశారని తప్పుడు ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడిన వారిలో అన్ని వర్గాల వారు ప్రాణత్యాగం చేశారని బిజెపి, ఎంఐఎం గుర్తుంచుకోవాలన్నారు. కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైద్రాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని, సెప్టెంబర్ 11 సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రోజు అని పేర్కొన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో జమీందార్లు, నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి సుమారు పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనన్నారు. నిజాం నిరంకుశపాలనలో మాతృభాషలో విద్యాబోధన నిషేదం, వెట్టి చాకిరి, నిరుద్యోగం, నిరక్షరాస్యత, దారిద్ర్యం ప్రజలను పట్టి పీడించాయని, అలాంటి పరిస్థితులే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొంటున్నాయని అన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ అమరుడు కోమారి రామయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, కోమారి హన్మంతరావు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకంలో.. సిమెంట్ రహదారులు డ్రైన్లకు ప్రాధాన్యత..

**జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి..**

**గ్రామా పనుల పురోగతిపై సమీక్ష.. ఉపాధి హామీ పనుల పై సమగ్ర నివేదిక..**



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లో సిమెంట్ రహదారులు, డ్రెయిన్స్ పనులకి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో డ్వామా పనులు పురోగతి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతిపాదించే పనుల విషయంలో సమగ్ర నివేదిక సిద్ధం చేసుకుని మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఆయా పనులను చేపట్టాలన్నారు. సాంకేతిక అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ప్రాజెక్టు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఆయా పనులకి చెందిన పరిపాలన ఆమోదం తో మాత్రమే పనులు పూర్తి చెయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 966 పనులకు గాను 89 కోట్ల 75 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఆయా పనుల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటి వరకు చేపట్టిన 83 పనులను 9 కోట్ల .59 లక్షలతో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు కోట్ల రూ.77 లక్షల వ్యయం తో 36 పనులు వివిధ దశలో ఉన్నాయని తెలిపారు. ఇంకా మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. రానున్న రోజుల్లో ప్రతిపాదించే పనుల్లో సిమెంట్ రోడ్లు , డ్రైనేజీ, అనుసంధాన రహదారుల (లింక్) పనులని చేపట్టడం దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సులు

**ఈ విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం తరగతులు**

**అందుబాటులోకి ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్**

**18 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ కోఆర్డినేటర్ మేడ తిరుపతి**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 11 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి కాకతీయ యూనివర్సిటీ పీజీ రెగ్యులర్ కోర్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్ కోర్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను సిపి గెట్ పిజి ఎంట్రన్స్ పరీక్షను రాసిన విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ నెల 18వ తేదీ నుంచి రెండవ విడత పిజి సీట్ల కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆయా కోర్సుల్లో చేరడానికి ఆన్లైన్ ద్వారా సీపీ గెట్ ర్యాంకు కార్డు, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్లలో 9959269975, 9948075400, 9959539369, 7780418194 సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ సూచించారు.

## గణేష్ నిమజ్జన శోభయాత్ర ట్రాఫిక్ రూట్ ఏర్పాట్లపై సీపీ పరిశీలన



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 11(వాయిస్ టుడే) రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని,రామగుండం పారిశ్రామిక ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తో కలిసి పరిశీలన జరిపారు. గణేష్ నిమజ్జన గోదావరి వంతెనపై నుంచి జరుగునున్నదని కావున సిబ్బంది, బందోబస్తు ఏర్పాట్లు మంచినీటి వసతి, గజ ఈత గాళ్ల లైటింగ్ వంటి సౌకర్యాల గురించి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పాటు మంచిర్యాల జిల్లాలో శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్ ప్రాంతాల నుంచి కూడా నిమజ్జనానికి గణనాథులు రానున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా నిమజ్జనానికి వచ్చే వాహనాల రూట్ వాటి ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. నిమజ్జనానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ కట్టుదిట్టమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు ,గోదావరిఖని ఎసిపి రమేష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, శ్రీరాంపూర్ ఇన్స్పెక్టర్ మోహన్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, సింగరేణి అధికారులు ,మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్

**అంజనీపుత్ర సేవలు ఆదర్శనీయం: మున్సిపల్ చైర్మన్ ఉప్పాలయ్య**

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 11 9(వాయిస్ టుడే): అంజనీపుత్ర సేవలు ఆదర్శనీయమని మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని సున్నం బట్టి వాడలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిదులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం మున్సిపల్ ఛైర్మెన్ ఉప్పలయ్య ,అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ అంజనీపుత్ర యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని ప్రజల లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఎస్ .కిషన్, సదానందం, డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



## ఏబీవీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

షాద్ నగర్ /వాయిస్ టుడే /సెప్టెంబర్ 11: కేశంపేట్ మండలం పరిధిలోని అల్వాల్ గ్రామంలో ఏబీవీ హాస్పిటల్ షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా హస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ కుమార్ మరియు సీఈఓ డాక్టర్ భార్గవి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా వ్యక్తిగత శుభ్రత పాటించాలి అని వారు అన్నారు. ఇక్కడ అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉంటారని అన్ని రకాల ఇన్స్యూరెన్స్ సదుపాయం అందుబాటులో ఉందని వైద్య శిబిరం లో పేర్లు నమోదు చేసుకున్న వారికి 60రోజుల ఉచితంగా చూస్తారు రక్త పరీక్షల మీద డిస్కౌంట్ ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్ స్వామీదాస్ పాస్టర్ తిమోతి పాస్టర్ శివకుమార్ గ్రామస్తులు నరేష్ జగదీష్ వెంకటేష్ మరియు హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ అన్వర్ రత్నం సోను పాల్గొన్నారు..

## బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిలో వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన ఏరియా జిఎం శ్రీనివాస్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 11 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి లో వినాయక మండపానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసిన బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాధాకృష్ణ, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ శ్రీధర్, సహాయ కార్యదర్శి పుట్ట శ్రీనివాస్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, టౌన్ సెక్రటరీ ఆడేపు రాజమౌళి, సీనియర్ సీపీఐ నాయకులు చిప్ప నర్సయ్య, డాక్టర్స్, ఏఐటీయూసీ నాయకులు, అంబులెన్స్ డ్రైవర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





## శ్వేతార్క ఆలయంలో పసుపు గౌరమ్మ

**ఘనంగా జరిగిన జ్యేష్టా లక్ష్మీ పూజ**

**మూడు రోజులపాటు జరగనున్న జ్యేష్టా దేవి పూజలు**

వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: జిల్లాలోని కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో జేష్టాష్టమి సందర్భంగా జ్యేష్టా దేవి పూజను మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇంటింటి నుండి సేకరించిన పసుపును ఉపయోగించి ఐదున్నర ఫీట్లకు పైగా ఎత్తుతో పెద్ద గౌరమ్మను తయారుచేసి అలంకరించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అయినవోలు రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో తెల్లవారుజామునే ఐదు గంటలకు మహిళలు గణపతి పూజ నిర్వహించి ఆలయ ప్రదక్షిణ కావించి అనంతరము సామూహికంగా పాల్గొని పెద్ద గౌరమ్మను తయారు చేశారు. ఆ తర్వాత జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పూజను నిర్వహించుటకు బాధ్యత తీసుకున్న ఎనిమిది మంది కార్యకర్తలకు దీక్ష వస్త్రాలు ఇచ్చి కంకణ ధారణ చేశారు. పూజల ఇంచార్జి తుమ్మా శ్రీనివాస్ నేతృత్వంలో కులకర్ణి మహేష్ శర్మ ఆధ్వర్యంలో 8 మంది ముత్తైదులు పూజలు నిర్వహించారు. జ్యేష్టా దేవి పూజ చేయడం వల్ల సకల దరిద్రాలు తొలగుతాయని రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి అన్నారు. నేడు సహస్ర గాజుల పూజతో, శుక్రవారం కుంకుమ పూజలతో పూర్తి అవుతుందని వారు తెలియజేశారు. అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని, అమ్మవారి దర్శించి ఆశీస్సులు పొందవలసిందిగా ఆయన కోరారు. ప్రతి సంవత్సరానికి ఒకసారి జరుపబడే ఈ జ్యేష్టా దేవి పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజానంతరం భక్తులు అన్నపూర్ణ భవనంలో అన్నదానంలో పాల్గొన్నారు.




## బ్యాంకులు లింకేజ్‌గా 4899 గ్రూపులకు 439.50 కోట్లు మంజూరు

**మహిళలు పారిశ్రామికవేత్తలుగ ఎదగాలి..**

**యూనిట్లు ఏర్పాటు దిశగా రుణాల మంజూరుకు చర్యలు..**

**జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి..**

రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 11 (వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో స్వయం సహాయక సంఘాలోని 4899 గ్రూపులకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 439.50 కోట్లు బ్యాంకు లింకేజ్ మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి . ప్రశాంతి పేర్కొన్నారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో డి ఆర్ డి ఏ, మత్స్యశాఖ, ఉద్యానవన,.పారిశ్రామిక శాఖలఅధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు బ్యాంకులు లింకేజి ద్వారా 4,899 స్వయం సహాయక సంఘాలకు 439.50 కోట్లు మంజూరు చేసామన్నారు. స్త్రీ నిధి పథకం ద్వారా ఇప్పటి వరకు 13,695 స్వయం సహా యక సంఘాలకు 77.18 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళా మార్ట్ లు, లక్ష్యం మేరకు అమ్మకాలు పెంచే విధం గా చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక పెట్టుబడి నిధులు నూరు శాతం వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందే దిశగా వారికి ఆర్థిక పరిపుష్టిని చేకూర్చాలన్నారు. మహిళలకు నూతనంగా జీవనోపాదిని కల్పించే దిశగా నూతనంగా యూనిట్లు ఏర్పాటు వారికి లోన్లు మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్యశాఖ, ఉద్యానవన శాఖ, పారిశ్రామిక శాఖల సమన్వయంతో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఆర్థిక పరిపుష్టిని ఏర్పాటు చేసే దిశగా యూనిట్లు స్థాపన ఏర్పాటుపై దిశ నిర్దేశం చేశారు. మహిళలకు జీవనోపాధి కలిగించి ఆర్థికంగా అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్ వి వి ఎస్. మూర్తి, డిపిఎంలు ఏ.గణేష్, వై.జనార్ధన్ రావు, ఎస్. సంపత్ కుమార్, ఏపీఎంలు పాల్గొన్నారు.



## సాయికుమార్ మొదటి వర్ధంతి సందర్భంగా అన్నదానం

భద్రాచలం, సెప్టెంబర్ 11 (వాయిస్ టు డే ) భద్రాచలం లో మాజీ సీపీఐ నాయకులు దివంగత బల్లా సాయికుమార్ మొదటి వర్ధంతి సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయికుమార్ మిత్ర మండలి ఆద్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు బి ఆర్ ఎస్ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. పట్టణం లోని కహల్ చిన్నారుల ఆశ్రమంలోనీ అనాథ చిన్నారులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్ స్నేహితులు ఆకోజు సునీల్ కుమార్, నాగరాజు, అనిల్, గఫార్, సాయి, కొల్లిపాక శివ, దానియేలు ప్రదీప్, బాబీ, గణేష్ , ప్రభు, బాబాయ్ రామకృష్ణ, నాని తదితరులు ఉన్నారు.